# ఘనంగా స్వరాష్ట్ర దశాబ్ది వేడుకలు




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 03, జూన్ 2024 16 పేజీలు

# కౌంట్‌డౌన్




**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

పార్లమెంట్ ఎన్నికల పలితాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. మరో 24గంటల్లో పోటి చేసిన అభ్యర్థుల భవితవ్యం తేలే అవకాశం ఉండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్ అలుముకుంది. గత నెల 13వ తేదిన ఖమ్మం పార్లమెంట్ స్థానానాకి ఎన్నికలు జరగగా ఈనెల 4వ తేదిన ఎన్నికల ఫలితాలు వెలవడనున్నాయి. ఖమ్మం పార్లమెంట్ స్థానానికి సంబంధించి ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం 7 ఆసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ఈవిఎంలను ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీ చైతన్య కళాశాలలోకి ఈవిఎంలను తరలించారు. పార్లమెంట్ స్థానానికి కౌంటింగ్ కేంద్రంగా చైతన్య కళాశాలల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం ఉదయం 8గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. కౌంటింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు ఉదయం 5.00గంటలకే చేరుకోవాలని, ఆయా రాజకీయా పార్టీలకు చెందిన ఎన్నికల ఏజెంట్లు ఉదయం 6గంటల వరకే కేంద్రంలోకి అనుమతించబడతుందన్నారు.

## 24గంటల్లో ఫలితాలు
## నేతల్లో టెన్షన్ టెన్షన్

జిల్లాలో ఖమ్మం పార్లమెంట్ పరిధిలో 16లక్షల31వేలు ఓటర్లు ఉండగా 12,41,133 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ ఓట్లు 10688 మంది

2వ పేజీలో...



## కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన రిటర్నింగ్ అధికారుల బృందం

8వ పేజీలో...









# కౌంట్‌డౌన్

**(మొదటి పేజీ తరువాయి..)**

వేయడం జరిగింది. ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్న సర్వీస్ ఓటర్లు 900మంది ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 434మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 7 నియోజక వర్గాల పరిధిలో 1896 పోలింగ్ కేంద్రాల నుంచి ఈవిఎంలను ఓట్ల కోసం అదే స్థాయిలో ఈవిఎంలను వాడారు. కౌంటింగ్ విధులు నిర్వహించడానికి మొత్తం 1200 మంది సిబ్బందిని నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి వి.పి,గౌతమ్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రత కోసం 250 మంది పోలీస్ సిబ్బందిని నియమించారు. జిల్లాలో ఎన్నికల సందర్భంగా ఎన్నికల ఫలితాలు రోజున ఎలాంటి ఆవాంఛనీయ సంఘటన జరగకుండా జిల్లా వ్యాప్తంగా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ పేర్కొన్నారు. అదే విధంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు విక్షించేందుకు జిల్లా వ్యాప్తంగా ఆరు ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేశామన్నారు.వాటిలో ఖమ్మం రైల్వే స్టేషన్, ఖమ్మం కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, సత్తుపల్లి, వైరా, మధిర బస్టాండ్‌లలో ఈ భారీ స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ఏజెంట్లుగా 565మందిని నియమించబడ్డారని ఎన్నికల ఏజెంట్లు నియమావళిని పాటించాలని కోరారు. అలాగే కౌంటింగ్ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించినట్లు కమీషనర్ వెల్లడించారు.

ఎన్నికల ఫలితాలకు సమయం దగ్గర పడుతుండటంతో పోటి చేసిన రాజకీయ అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. రెండు నెలలుగా ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై ఉన్న రాజకీయ పార్టీల నేతలు ఈ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. ఖమ్మం పార్లమెంట్ స్థానం బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు ఈ సారి కూడా ఈ స్థానాన్ని గెలిచి తమ ఖాతలో వేసుకోవాలని తహతహలాడుతోంది. జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారిన నేపథ్యంలో ఇటీవల జరిగిన ఆసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకొని 2లక్షల65వేల ఓట్ల అధిక్యతను ఆయా నియోజకవర్గాల్లో సాధించింది. దీంతో ఈ సారి గెలుపు తమదేనని ఆలోచనలో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నాయి. అలాగే బీజేపి పార్టీ 7 ఆసెంబ్లీ నియోజకవర్గాల్లో 16,500 ఓట్లను మాత్రం సాధించింది. ఈ సారి ఆ పార్టీకి పార్లమెంట్ స్థానంలో ఘననీయమైన ఓట్లు పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. బీజేపికి పెరిగిన ఓట్లు ఏ పార్టీ నుంచి పెద్ద మొత్తంలో బదిలీ అయ్యాయో అనే అంశంపై జిల్లాలో రాజకీయ వర్గాల్లో చర్చానీయాంశమైంది. బీజేపి చీల్చే ఓట్లు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.



## ఇడ్లీ గరంబండ్ల యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కార్పొరేషన్, జూన్ 2, ప్రభాతవార్త:**

ఖమ్మం మయూరిసెంటర్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఖమ్మం నగర ఇడ్లీ గరం బండ్ల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇడ్లి గరం బండ్ల యూనియన్ ప్రెసిడెంట్ బోడ వీరన్న మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భవించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని 11 సంవత్సరాలోకి అడుగు పెడుతున్న సందర్భంగా తెలంగాణ ప్రజలకు 11వ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా తెలంగాణ రావడం కోసం కష్టపడ్డ విద్యార్థి బలిదానాలు, వారి త్యాగాలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇడ్లి బండ్ల యూనియన్ ప్రెసిడెంట్ బోడ వీరన్నతో పాటు రమణ, ఆనంద్,రమేష్, ఏసు, శ్రీను, వేణు, దేవేందర్, సుమన్, భాస్కర్, రాంబాబు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# హాస్టల్‌లోని విద్యార్థులకు ఇంటిని మరిపించేలా వసతి సౌకర్యాలు





**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు ఈ నెలలో ప్రారంభమవుతున్నందున విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ఇంటిని మరిపించేలా అన్ని వసతి సౌకర్యాలు కల్పించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. ఆదివారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని స్పెషల్ ఆఫీసర్‌లతో పాఠశాలలో మౌళిక వసతుల ఏర్పాట్లు పూర్తి అయిన పనుల వివరాలు, వాటికి సంబంధించిన సమగ్ర డాటా గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ .. ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో విద్యార్థిని, విద్యార్థులు అందరూ బెడ్లపై పడుకునే విధంగా కాట్ కటింగ్ పనులు, పాఠశాల గదిలో గాలి, వెలుతూరు వచ్చేలా వెంటి లెటర్స్‌కు మెన్ ఏర్పాట్ల పనులు, ప్రతి పాఠశాల వసతిగృహం సర్వ సుందరంగా తీర్చిదిద్దే పనులు పరిశుభ్రత పనులు, కొన్ని పాఠశాలల్లో డార్మెటరి తరగతి గదులకు ఆల్ఫాబెట్ల ప్రకారం నెంబర్లు వేయించే పనులు, విద్యార్థులు పడుకునే గదులలో నాలుగు బెడ్లకు కలిపి ఒక ఫ్యాన్ తప్పనిసరిగా ఉండే విధంగా డిజైన్ పనులు పూర్తి స్థాయిలో కంప్లీట్ చేయడం జరిగిందని, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు అన్ని రూంలకు ఏర్పాటు చేశామని, అదేవిధంగా మంచినీటి సరఫరా ట్యాపులు, టాయిలెట్లు, బాత్రూంలు, డ్రైనేజీలు శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టామని, విద్యార్థులకు మంచినీరు అందించడానికి బోర్లు గాని, పిల్లలు భోజనాలు చేసిన తరువాత ప్లేట్లు కడుక్కోవడానికి ట్యాంకును ఏర్పాటు చేసి ట్యాంకు చుట్టూ మురికి నీరు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. అనంతరం పాఠశాలలు, వసతి గృహాల వారీగా ఏర్పాట్లు సమకూర్చిన దానికి సంబంధించిన ఫోటోగ్రఫీ, ఖర్చుల వివరాలు పరిశీలించారు. అనంతరం యూనిట్ అధికారులు హెచ్ఎం వార్డులతో కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏడి అగ్రికల్చర్ భాస్కరణ్, ఎఫ్‌డీసీ అశోక్, ఏసీఎంవో రమణయ్య, డీటీఆర్‌వోఎఫ్‌ఆర్ శ్రీనివాస్, ఏటిడివోలు నరసింహారావు, రూపాదేవి, చంద్రమోహన్, ఏపీవో పవర్ మునీర్‌పాషా, జేడీఎం హరికృష్ణ, జీసీడీవో అలివేలు మంగతాయారు, వివిధ పాఠశాలల నుంచి ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**సారపాక, ప్రభాతవార్త :**




సారపాక బ్రిలియంట్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ జాతీయ జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం బీఎన్ఆర్ మాట్లాడుతూ .. తెలంగాణ అవతరణ చారిత్రాత్మక ఘట్టం అని తెలంగాణ ప్రజలంతా ముక్తకంఠంతో కోరి సాధించుకున్న ఒక అపూర్వ విజయం అని ఎందరో అమరవీరుల త్యాగ ఫలం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని ఆయన తెలియజేశారు. దేశానికే దిక్సూచిగా ప్రగతి ప్రస్థానాన్ని తెలంగాణ రాష్ట్రం కొనసాగిస్తుందని అన్నారు. ఇంత గొప్ప విజయాన్ని సాధించినందుకు ప్రతి ఒక్క తెలంగాణా బిడ్డ గర్వించాలన్నారు. మునుముందు అన్ని రంగాల్లో కూడా ముందుండాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెయింట్‌పాల్స్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని సెయింట్ పాల్స్ పాఠశాల ఆవరణలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని అలిన ఎడ్యుకేషనల్ సొసైటీ మెంబర్ జ్ఞానమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఉన్న ప్రాముఖ్యతను పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ డా.కే.అబ్రహం, ప్రధానోపాధ్యాయులు రాధా మంజరి మాట్లాడుతూ .. రాష్ట్ర సాధనకు ఎంతోమంది కవులు, మేధావులు, విద్యార్థులు, సామాన్యుల త్యాగాల ఫలితమే ఈనాటి తెలంగాణ అని తెలియజేస్తూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ




కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# కామేపల్లిలో తెలంగాణ పదేండ్ల పండుగ

**కామేపల్లి, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మండల కేంద్రమైన కామేపల్లిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకుని జాతీయ పతాకాలను ఆవిష్కరించి వేడుకల విశిష్టతను





వివరించారు. ప్రజలకు స్వీట్లను పంపిణీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి బానోత్ సునీత రాందాస్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో, పంచాయతీ కార్యాలయంలో ఏవో, స్పెషల్ ఆఫీసర్ బి. తారాదేవి, పిహెచ్‌సిలో డాక్టర్ నెల్లూరి చందన, గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎస్. లలితకుమారి, సొసైటీ కార్యాలయంలో చైర్మెన్ గుజ్జర్లపూడి రాంబాబు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పి. ప్రవీణ్‌కుమార్, సెర్ప్ కార్యాలయంలో ఎపిఎం కట్టా సరేందర్‌బాబు, ఆర్‌కెపురం పాఠశాలలో హెచ్‌ఎం రత్నకిరణ్, కళాశాలలో ప్రిన్సిపాల్ విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఎంపిడివో జి. రవీందర్, ఏపివో అద్దంకి శ్రీరాణి, ఆర్ఐ సక్రు నాయక్, పంచాయతీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్, అంగన్‌వాడి టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, వై. జ్ఞానమ్మ, డి. వసంత, ఎస్. సత్యావతి, ఏ. నిర్మల, డాక్టర్ జి. శిరీష, హెచ్ఇవో బి. దూప్‌సింగ్, హెచ్‌ఎం రత్నకిరణ్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జడ్‌పిటిసి బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్, ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీర రమేష్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి



సత్యనారాయణ, ఎంపిటిసి సునీత, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు అజ్మీర సుశీలబాయి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ పదేండ్ల పండుగలో ఫార్మాశిష్టు కొత్తపల్లి కృష్ణారావు జయ జయహే తెలంగాణ కొత్త గీతం ను ఆలపించారు. అదే విధంగా మండల వ్యాప్తంగా రాష్ట్రా అవతరణ దినోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు.

# చదువుతోపాటు క్రీడలు కూడా అవసరం...

### - ముగిసిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు - ముగింపు వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీలు

**పాల్వంచ, జూన్ 2 - ప్రభాతవార్త:**

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు విద్యార్థులు ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. క్రీడా ప్రాధికార సంస్థ తెలంగాణ (ఎస్ఏటీఎస్) సహకారంతో జిల్లా యువజన, క్రీడల కార్యాలయం కొత్తగూడెం ఆధ్వర్యంలో మే 1నుంచి 31వ తేదీ వరకు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ముగిశాయి. ఈ సందర్భంగా పాల్వంచలోని శ్రీనివాసకాలనీలో ఉన్న మినీ స్టేడియంలో జరిగిన ముగింపు వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి ఎంతో





దోహదపడతాయని అన్నారు. శిక్షణ శిబిరంలో నేర్చుకున్న మెళవకులు వారికి భవిష్యత్తులో ఎంతో ఉపయోదపడతాయన్నారు. ఇంతటితోనే ఆపివేయకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొని ప్రతిభ కనపర్చి జిల్లాకు మంచిపేరు తేవాలని, భవిష్యత్తులో అత్యున్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మినీ స్టేడియంలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులో ఉంచాలని పంచాయతీరాజ్ ఈఈ, డీవైఎస్‌వోలను కలెక్టర్ ఆదేశించారు. ఖేలో ఇండియా ఆర్చరీ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించి పిల్లల ఆర్చరీ నైపుణ్యాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. నెలరోజుల పాటు పిల్లలందరూ శ్రద్ధగా వివిధ క్రీడల్లో తర్ఫీదు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నా రు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు, మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్‌రాజు, డీవైఎస్‌వో పరంధామరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వైరా, జూన్02, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైరాలో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ జాతీయ జెండాను ఎగరవేశారు. అమరవీరులకు స్మరించుకొని జాతీయ నాయకులకు తెలంగాణ వీరులకు జోహార్లు అర్పించారు. అందరికి సమా న హక్కులు కల్పిసూనత ప్రగతి దిశగా రాష్ట్రాన్ని నడుపుతూ దేశంలోని తెలంగాణ మోడల్ ఆవిష్కరిస్తామని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు వైరా మండలంలోని గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ప్రభుత్వ అధికారులు, స్థానిక నేతలు జాతీయ జెండాలను ఎగరవేశారు. తెలంగాణ రాష్ట్ర



ఆవిర్భావ దశాబినద ఉత్సవాలను పురస్కరించుకొని కార్యాలయాలు ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో ముంచెత్తారు. ఏసిపి కార్యాల యంలో ఏసిపి రెహమాన్, తహశీలానదర్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసరావు జాతీయ జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు టివి.చౌదరి

**కొణిజర్ల, జూన్02, ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు టివి. చౌదరి సైద్ధాంతిక నిబద్ధత కలిగిన ప్రజా నాయకుడని ఆ పార్టీ నాయకులు పెదమల్ల సత్యనారాయణ, కనపర్తి విష్ణుమూర్తి అన్నారు. ఆదివారం టివి. చౌదరి నాల్గో వర్ధంతిని ఆయన స్వగ్రామం తనికెళ్లలో పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. చౌదరి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ చౌదరి యుక్త వయస్సులోనే యువజన సమాఖ్యలో ప్రధాన పాత్ర పోషించి అటు పిమ్మట కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీల నాయకునిగా పనిచేశారని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా జిల్లా నలు మూలల కమ్యూనిస్టు ఉద్యమాన్ని విస్తరింప జేశారని కొనియాడారు. రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా, తనదైన శైలిలో విశేష కృషి చేశారన్నారు. చౌదరి తన స్వగ్రామం తనికెళ్లను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది ఇక్కడిప్రజల హృదయాల్లో



చిరస్థాయిగా నిలిచిపోయారని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలోపెదమల్ల రత్తమయ్య, బానోతు రామయ్య, పొట్లపల్లి సీతారామయ్య, గడల శ్రీనివాసరావు, చాట్ల భాస్కర్, మేకల మల్లికార్జున్, అజ్మీర వీరయ్య, పొట్లపల్లి సరవయ్య, పెదమ్మల అంజయ్య, లింగమూరినత, నర్సింహారావు, రాములు, సిపిఎం కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, లేడిబోయిన గోపాలరావు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి



**నేలకొండపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:**

కొరట్లగూడెం గ్రామంకు చెందిన ఉపాధి హామీ కూలీ గాదె కోశ్వరరావు (59) వడదెబ్బకు గురై శనివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. గత కొద్ది రోజులుగా గాదె కోటేశ్వరరావు కుటుంబ సభ్యులతో కల్సి గ్రామంలో జరిగే ఉపాధి పనులకు వెళ్తున్నాడని వారు చెప్పారు. పని ప్రదేశంలో ఎండ వేడిమి తట్టుకోలేక కోటేశ్వరరావు తీవ్ర అస్వస్థతకు గురైనాడని వారు చెప్పారు. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ వాహనంలో గాదె కోటేశ్వరరావును నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించగా అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే కోటేశ్వరరావు మార్గమద్యలోనే మృతి చెందినట్లు తెలిపారన్నారు. మృతుడు గాదె కోటేశ్వరరావుకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతుడు గాదె కోటేశ్వరరావు మృతదేహంను మండల సిపిఎం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, దేగల వెంకటేశ్వరరావు, గురజాల వెంకటేశ్వర్లు, గురజాల ఉపేందర్‌రావు, చిట్టెంశెట్టి నాగేశ్వరరావు, మంకెనపల్లి నర్సింహరావు, కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి మైసయ్య, గాదె నర్సింహరావు, కొత్తపల్లి సుబ్బయ్య, బచ్చలకూరి నాగరాజు, మండల బిఆర్ఎస్ నాయకులు మంకెనపల్లి రాము, కర్ల వెంకటేశ్వర్లు సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు





**అశ్వారావుపేట రూరల్, జూన్ 2 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను అశ్వారావుపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి జాతీయ జెండాను ఎగుర వేసి మాట్లాడుతూ ఎంతో మంది అమర వీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, తెలంగాణ వచ్చుడో లేక చచ్చుడో అనే నినాదంతో పోరాడి సాదించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అమర వీరులకు నివాళి అర్పిస్తూ మౌనం పాటించారు. అనంతరం అశ్వారావుపేట, పేరాయిగూడెం పంచాయతీలలో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో ఎంపిపి పాల్గొన్నారు. గాంధీ విగ్రహానికి జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో: మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు తుమ్మా రాంబాబు జెండా ఎగుర వేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త జూపల్లి రమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణా దశాబ్ది వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 02, ప్రభాతవార్త**



మండల వ్యాప్తంగా తెలంగాణా ఆవిర్భావ దశాబ్ది వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం తహశీల్దార్ జగదీష్ ప్రసాద్, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఓ మహాలక్ష్మి, పోలీస్ స్టేషన్లో ఎస్సై చంద్రశేఖర్ లు స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించి, జాతీయ పతాకావిష్కరణ గావించారు. పలు పంచాయతీ కార్యాలయాలు, విద్యాలయాలలో కూడా దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు.




## కాటేసిన కాలం

**-వడదెబ్బతో ఆటోడ్రైవర్ మృతి**

**-తలకొరివి పెట్టిన తనయ**

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం సారపాక పట్టణంలోని విషాధకర సంఘటన చోటుచేసుకుంది. ఆటో డ్రైవర్ శీలం రాంప్రసాద్ వడదెబ్బకు గురై మరణించాడు. అతనికి భార్యతో పాటు ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం పెద్ద దిక్కుని కోల్పోవడంతో ఆ కుటుంబసభ్యుల రోధనలు మిన్నంటాయి. చూపరులను కన్నీటి పర్యంతానికి గురి చేశాయి. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వారం రోజులుగా విపరీతమైన ఎండతో పాటు ఉబ్బ తీవ్రత ఎక్కువ ఉండగా కుటుంబ పోషణ కోసం రెక్కాడితే డొక్కాడని శీలం ప్రసాద్ కుటుంబం కోసం ఎండను సైతం లెక్క చేయకుండా ఆటో నడపడానికి వెళ్ళి ఎండ దెబ్బ తగిలి చనిపోయినట్లు పేర్కొన్నారు. మృతుడు రాంప్రసాద్‌కు ముక్కుపచ్చలారని ఆయన కుమార్తె తలకొరివి పెట్టిన హృదయవిధారకర ఘటన చూపరులను కన్నీంటిపర్యంతం చేసింది.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సదర్భగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం జాతీయ పతాకం ఎగురవేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అవతరణ ముందు రోజు సాయంత్రం నుంచి పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల గ్రామపంచాయతీ కార్యాలయాలు విద్యుత్ వెలుగులతో అలంకరించారు. ఈ వేడుకలలో భాగంగా తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ ముజాహీద్, స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో జములారెడ్డి, బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి పీ.నిర్మల, పోలీసు స్టేషన్‌లో ఎస్సై సుమన్, మోరంపల్లి బంజర్ పశువైద్యశాల నందు డా.రవీందర్, బూర్గంపహాడ్ రైతు వేదిక నందు వ్యవసాయ శాఖాధికారి ఆర్.శంకర్, ఇతర పార్టీ కార్యాలయాల్లో మండలంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ కార్యాలయాలు, రైతు వేదికలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల నందు ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు ఎస్సై నాగభిక్షం, డీటీ రామ్‌నరేష్, ఏపీఎం నాగార్జున, ఆర్ఐలు నరసింహారావు, ముత్తయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘు, సూపరింటెండెంట్ రవి, జూనియర్ అసిస్టెంట్‌లు విజయలక్ష్మి, టైపిస్టు మాధవి, ఏఈవోలు రవితేజరెడ్డి, ప్రసాద్, నాగవైష్ణవి, ,ఏపీవో విజయలక్ష్మి, ఏఎస్‌వో ప్రదీప్, ఉపాధ్యాయులు, టీఏలు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# భద్రాచలంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*భద్రాచలంటౌన్,జూన్ 02, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, ఐటిడిఏ ప్రాంగణం, ఏఎస్పీ కార్యాలయం, గ్రామపంచాయతీ, వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కోర్టు ఆవరణలో న్యాయమూర్తి జస్టిస్ ఎం.వెంకటేశ్వర్లు న్యాయవాదుల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఐటిడిఏ ప్రాంగణంలో పీవో ప్రతీక్‌జైన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ పరితోష్ పంకజ్ పట్టణ సీఐ సంజీవరావు, ఎస్సై పీ.వీ.ఎన్.రావు, విజయలక్ష్మి, ట్రాఫిక్‌ఎస్సై మధుప్రసాద్‌ల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ పతాకావిష్కరణ గావించిన అనంతరంపోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. రాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికి అభినందనలు తెలిపారు. ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 వసంతాలు పూర్తి చేసుకుని 11 వసంతంలోకి అడుగు పెడుతూ ఉత్సాహ పూరిత



వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారి ఆశయాలు, ఆకాంక్షల మేరకు జిల్లాను అభివృద్ధి పథంలో పయనించుటలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కే.దామోదర్‌రావు సిబ్బంది సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించగా, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సంబంధించిన సీఆర్‌వో కార్యాలయంలో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి సహాయ కార్యనిర్వహణాధికారి భవాని రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేగేశ్న రవీంద్రరాజులు, సిబ్బంది సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, ప్రత్యేక సబ్ జైలు నందు జైలు సూపరింటెండెంట్ జిడుగు ఉపేందర్, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యనిర్వహణ అధికారి వెంకటేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి కే.చంద్రశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించగా ఐకేపీ ఏపీఎం వెలుగు సిబ్బంది, మండల రిసోర్స్ సెంటర్ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తెలంగాణ గేయాన్ని ఆలపించారు. అదేవిధంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో కూడా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. 10 ఏళ్ళ కేసిఆర్ పాలనలో తెలంగాణ అద్భుతమైన ప్రగతిని సాధించిందని, ఎందరో అమరుల త్యాగాల వల్ల తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. మండల నాయకులు ఆకోజు సునీల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాండ్ర వెంకటరమణ, మానె రామకృష్ణ, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, రేపాక పూర్ణచంద్రరావు, కోలా రాజు, పడిసిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో తోపుడు బండ్లు పంపిణీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని రూపా స్కూల్ నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తులకు జీవన ఉపాధి కొరకు రూ.2లక్షల విలువ గల 12 తోపుడు బండ్లు)ను పంపిణీ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ అధ్యక్షురాలు మహాలక్ష్మి, దాతలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి మాట్లాడుతూ .. భద్రాచలం రోటరీ క్లబ్, రోటరీ క్లబ్ మొయినాబాద్ సంయుక్తంగా ఈ కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి విద్యాసాగర్, అసిస్టెంట్ గవర్నర్ వేణుగోపాల్, మాజీ అధ్యక్షులు యశోద రాంబాబు, మునికేశవ్, రఫీ, మధు, అజయ్‌కుమార్, అజీమ్, చలపతి, శ్రీధర్‌రెడ్డి, సాంబశివరావు, బంధు నరసింహారావు, చైతన్య, పాషా, ప్రెసిడెంట్ ఎలెక్ట్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చర్ల, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం చర్ల కార్యాలయం వద్ద చైర్మన్ పరుచూరి రవికుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్‌లు ఉప్పలపాటి సత్యనారాయణ, సుందరి పెద్దిరాజు, దుబ్బా సత్యం, మచ్చా జగన్నాధం, మునిగెల శ్రీనివాసరావు, శేశెట్టి శారద, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు చింతూరి వెంకట్రావు, వర్తక సంఘం అధ్యక్షుడు శేశెట్టి సాంబశివరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి వేణు, తోటమళ్ళ వరప్రసాద్, సంఘం కార్యదర్శి ఎస్.డీ.జిలాని, సిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రాజమండ్రిలోని శ్యామలనగర్‌కు చెందిన ఎస్.దుష్యంత్, సునీల దంపతులు రూ.1లక్ష విరాళాన్ని సమర్పించారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్ధం విచ్చేసిన వీరు దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరాజుకు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు దాతలకు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేసి అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## సమాచారం మాకు బహుమతి మీకు

**-మావోయిస్టుల సమాచారం కోసం**

**-పోలీసు వినూత్న ప్రచారం**

*చర్ల, ప్రభాతవార్త :*

తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టుల అణచివేత లక్ష్యంగా పోలీసులు పలు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారు. సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘాను ఏర్పాటు చేసిన పోలీసులు మావోయిస్టుల సమాచారం నిరంతరం సేకరించేందుకు పటిష్టమైన కొరియర్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. మరో అడుగు ముందుకేసి మావోయిస్టుల సమాచారం ఇస్తే బహుమతి ఇస్తామని బహిరంగంగా ప్రకటించారు. అందులో భాగంగా సమాచారం మాకు బహుమతి మీకు అనే కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. నిషేధిత మావోయిస్టులకు చెందిన ఫోటోలను వాల్‌పోస్టర్లలో ముద్రించి సమాచారం ఇస్తే బహుమతి ఇస్తామని మండలంలోని పలు గ్రామాలలో ప్రాంతాలలో వాల్ పోస్టర్‌ను అతికించారు. ఎవరికైనా మావోయిస్టుల సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఫోన్ నెంబర్‌లు కూడా పోస్టర్‌లో వెల్లడించారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*మధిరరూరల్, జూన్ 2, ప్రభాతవార్త:*
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పలు పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో ఇన్‌చార్జ్ శ్రీనివాసరావు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండెం లలిత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నాయకులు దారా బాలరాజు, చావా వేణు,



అద్దంకి రవికుమార్, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, షేక్.జహంగీర్, జాకీర్‌హుస్సేన్, పయాజ్, నిడమానూరి వంశీకృష్ణ, బాలూనాయక్, యన్నం కోటేశ్వరరావు, రంగా శ్రీనివాసరావు బిట్రా ఉద్దండయ్య, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రీ, మహ్మద్ రహీం, కోటా డేవిడ్, పగిడిపల్లి డేవిడ్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూడా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలం అలుపెరగని పోరాటాలకు దక్కిన ప్రతిఫలం మన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తూ ప్రగతి పథంలో ప్రజాప్రభుత్వం ప్రయాణిస్తున్న వేళ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సోనియాగాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండెం లలిత, కౌన్సిలర్లు కోనా ధనికుమార్, మల్లాది వాసు, మునుగోటి వెంకటేశ్వరరావు, నాయకులు చావా వేణు, అద్దంకి రవికుమార్, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, షేక్.జహంగీర్, జాకీర్‌హుస్సేన్, పయాజ్, నిడమానూరి వంశీకృష్ణ, బాలూనాయక్, యన్నం కోటేశ్వరరావు, రంగా శ్రీనివాసరావు బిట్రా ఉద్దండయ్య, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రీ, మహ్మద్ రహీం, కోటా డేవిడ్, పగిడిపల్లి డేవిడ్, మువ్వా



వెంకయ్యబాబు, పత్తేపురపు సంగయ్య, తన్నీరు రామకృష్ణ, యర్రగుంట రమేష్, మాగం ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే మునిసిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను కమిషనర్ షఫీఉల్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మేడికొండ కల్యాణి, వైవీ.అప్పారావు, మల్లాది వాసు, వంకాయలపాటి నాగేశ్వరరావు, కోనా ధనికుమార్, యర్రగుంట లక్ష్మీ, కట్టా గాంధీ, మునిసిపల్ మేనేజర్ రవీందర్, మెప్మా, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెరుపల్లి శ్రీధర్, మందడపు రామారావు, గడ్డం భద్రయ్య, బెజవాడ రవిబాబు, రామిశెట్టి నాగేశ్వరరావు, మేడికొండ కిరణ్, పెరుమాళ్లపల్లి విజయరాజు, చావా వేణు, చెరుకూరి వెంకటేశ్వరరావు, ఉద్దండు

పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను పట్టణ అధ్యక్షుడు మల్లాది హన్మంతరావు కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి, అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకూరి కృష్ణారావు,



వంకాయలపాటి వెంకటనాగేశ్వరరావు, మేడేపల్లి రాణి, గద్దల ప్రకాశరావు, మేడా వెంకటేశ్వరరావు, పాశం రామనాథం, యలమంచిలి శివ, అనుమోలు సతీష్, రామయ్య, నందా గోపి, నాగులవంచ శ్రీనివాసరావు, వినుకొండ కృష్ణమూర్తి, వేల్పుల కొండ, బాషా, చటారి ముసలి, ఆశీర్వాదం పాల్గొన్నారు. అలాగే



మదుపల్లి గ్రామంలో సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జెండాను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వూట్ల కొండలరావు, నాయకులు పెరుమాళ్లపల్లి ప్రకాశరావు, వూట్ల కామేశ్వరరావు, పంగా శేషగిరి, అన్నవరపు సత్యనారాయణ, చెరుకూరి వెంకటేశ్వరరావు, మల్లవరపు అప్పారావు, బ్రహ్మం, గోపి, రత్తమ్మ పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*బోనకల్, జూన్ 02, ప్రభాతవార్త*
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఆదివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో తెలంగాణ, ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో అసువులు బాసిన అమర వీరుల స్థూపం వద్దకు అధికారులు చేరుకుని నివాళ్లర్పించారు. అనంతరం మండల కేంద్రంలో ఖమ్మం బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ప్రొఫెసర్



జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో తొలుత తెలంగాణ తల్లి, జాతిపిత, ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటాలకు పూలమాలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎంపిపి కంకణాల సౌభాగ్యం ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, వివిధ పార్టీల నాయకులు, మీడియా మిత్రులు నాయకుల చిత్రపటాలకు



పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం తహసీల్దార్ పున్నం చందర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. స్నేహాంజలి మండల సమాఖ్యకార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు రేఖ జాతీయ జెండా ఆవిష్కరించారు. బోనకల్ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను కార్యదర్శి దామళ్ల కిరణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపిడిఓ లకావత్ రాజు, ఎంపిపి కంకణాల సౌభాగ్యం, జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, వైస్ ఎంపిపి గుగులోత్ రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, రావినూతల ఎంపిటిసి కందిమళ్ల రాధ, చిరునోముల ఎంపిటిసి హైమావతి, బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు, గిర్దావర్ గుగులోత్ లక్ష్మణ్, ఎంపిఓ వ్యాకరణ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, ఎపిఓ బసవోజు కృష్ణకుమారి, జూనియర్ అసిస్టెంట్ ఉమ, ఈజీఎస్ సిబ్బంది భాగ్యలక్ష్మి, స్నేహాంజలి

మండల సమాఖ్య ఎపిఎం యుద్దన పూడి పద్మలత, మండల సమాఖ్య కార్యాలయ సిబ్బంది, నాయకులు కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, బిజెపి మండలాధ్యక్షులు వీరపనేని అప్పారావు,



వైఎస్ఆర్ సిపి మండల అధ్యక్షులు షేక్ మౌలాలి, టిడిపి మండలాధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## దాడి ఘటనలో కేసు నమోదు

*పాల్వంచ క్రైం, జూన్ 2 - ప్రభాతవార్త:*
మరదలిపై వదిన దాడి చేసిన ఘటనపై పాల్వంచ రూరల్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. మండల పరిధిలోని నాగారం కాలనీకి చెందిన జర్పుల లక్ష్మీ తన అక్క కోడలి స్థలంలో చిన్న రేకుల షెడ్డు నిర్మించుకొని జీవనం సాగిస్తోంది. గతంలో ఆమెకు ఆమె వదిన బోడ పోలికి వివాదాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే మధ్యాహ్నం పోలి సదరు లక్ష్మీ ఇంటికి వచ్చి ఆమెను దుర్భాషలాడి ఆమెపై బండరాయితో దాడి చేసి చంపుతానని బెదిరించింది. ఈ ఘటనలో లక్ష్మీ కంటికి గాయమైంది. లక్ష్మీ ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ధార్మిక సభ




*బోనకల్, జూన్ 02, ప్రభాతవార్త*
మండలంలోని జానకీపురంలో ఎఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ముస్లిం ఐక్య సంఘం బోనకల్ మండల కమిటీ అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా ఆధ్వర్యంలో ధార్మిక సభ జరిగింది. ఈసభకు సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహీద్ మాట్లాడుతూధార్మిక విద్యను పిల్లల్లో పెంపొందించి నైతిక విలువలు కలిగిన పౌరులుగా తీర్చి దిద్దాలన్నారు. ఈ సభకు ముఖ్యఅతిధులుగా వచ్చిన ఉర్దూ ప్రసంగీకులు మౌలానా వజీహుద్దీన్ ఖాశ్మీ, తెలుగు ప్రసంగీకులు అఫ్రోజ్ అహ్మద్, హజ్రత్ ఇబ్రహీం జీవిత చరిత్ర, ఇస్లాం విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు జానిమియా, మండల కమిటీ సభ్యులు సయ్యద్ మదార్ సాహెబ్, రఫీ, చాంద్ పాషా, దస్తగిరి, షాజహాన్ బాబు, బోనకల్, ముదిగొండ మండలాల ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

*పాల్వంచ క్రైం, జూన్ 2 - ప్రభాతవార్త:*



ఈత నేర్చుకోవడానికి వెళ్లి కాలువలో మునిగి విద్యార్థి మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. పాల్వంచ పట్టణ పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. పట్టణంలోని శివనగర్‌కు చెందిన అలవల గౌతమ్ (17) డిగ్రీ చదువుతున్నాడు. తన స్నేహితులు ఈర్ల సంపత్, చింతల చెరువు లక్ష్మీరామ్‌లతో కలిసి ఈత నేర్చుకోవడానికి కరకవాగు ప్రాంతంలోని కిన్నెరసాని కాలువ వద్దకు చేరుకున్నారు. ఈత నేర్చుకుంటుండగా గౌతమ్ అకస్మాత్తుగా నీటమునిగి స్నేహితులకు కనిపించకపోవడంతో వారు నీటి అడుగుభాగంలో వెతికారు. కానీ ఎంతరూ గౌతమ్ కనిపించకపోవడంతో గౌతమ్ బంధువులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న గౌతమ్ తండ్రి రాములు, అతని కుటుంబ సభ్యులు కాలువ అడుగు భాగంలో వెతికి గౌతమ్‌ను ఒడ్డుకు చేర్చి పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి చేర్చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను మృతి చెందాడని నిర్ధారించారు. తండ్రి రాములు ఫిర్యాదు మేరకు పట్టన ఎస్సై రాముకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటో కారు ఢీ - నలుగురికి గాయాలు

*పాల్వంచ క్రైం, జూన్ 2 - ప్రభాతవార్త:*
ఆటో కారు ఢీ కొన్న ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై పాల్వంచ రూరల్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. సుజాతనగర్ మండలానికి చెందిన ఆటో డ్రైవర్ భూక్యా కృష్ణ, టేకులపల్లి మండలానికి చెందిన రాంసింగ్, మంగీలాల్, పురియాలతో కలిసి తన ఆటోలో భద్రాచలానికి వెళ్తున్నాడు. పాల్వంచ రంగాపురం వద్దకు చేరుకోగానే ఎదురుగా భద్రాచలం నుంచి పాల్వంచ వైపు వస్తున్న కారు అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న నలుగురు కిందపడిపోయారు. ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా డ్రైవర్ కృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుల్లో ఒకరైన రాంసింగ్ కొడుకు రాందాస్ ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## స్వేచ్ఛాయుత తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యమవుదాం



*కొత్తగూడెం, జూన్ 2 - (ప్రభాతవార్త):*
పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధాలు లేని స్వేచ్ఛాయుత పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, అలాంటి తెలంగాణ నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. గడిచిన పదేళ్లలో దేశంలోనూ, రాష్ట్రంలోనూ స్వేచ్ఛలేని నిర్బంధాలతో కూడిన పాలన సాగిందని అన్నారు. కార్మికులు, కర్షకులు, కష్టజీవులు, ఉద్యోగులను తమ డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచడమే నేరంగా ప్రభుత్వాల పనితీరు కొనసాగిందన్నారు. ఈకార్యక్రమంలో కంచర్ల జమలయ్య,వీరస్వామి, వాసిరెడ్డి మురళి, గెద్దాడ నగేష్, భూక్యా శ్రీనివాస్, నాయకులు పిడుగు శ్రీనివాస్, యూసఫ్, ధర్మరాజు, నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలి



*కొత్తగూడెం టౌన్, జూన్ 2 - (ప్రభాతవార్త):*
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను రేకెత్తించి 1969 ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించి వారిని అన్ని విధాలా ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర అవతరణ దినోతనసవాన్ని పువరస్కరించుకొని బస్టాండ్ సెంటర్‌లో అమరవీరుల స్థూపం వద్ద 1969 ఉద్యమకారులతో కలిసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాథ్యూస్, కందుకూరి మదనయ్య పాల్గొన్నారు.

## సాంస్కృతిక, క్రీడారంగాలపై దృష్టి సారించాలి



*కొత్తగూడెం టౌన్, జూన్ 2 - (ప్రభాతవార్త):*
విద్యార్థులు, యువకులు చదువులకే పరిమితం కాకుండా సాంస్కృతిక క్రీడారంగాలపై దృష్టి సారించి సమాజంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. కొత్తగూడెం ఫిల్మ్ య్యాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన అండర్ 25 ఉమ్మడి జిల్లా స్థాయి నృత్య పోటీలను ఆదివారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లాలో కళాకారులకు కొదువవలేదని, జాతీయ, అంతర్జాతీయ రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు సాధించిపెట్టారని, మరింతగా ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో జిల్లాకు తగిన గుర్తింపు తెస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభురాజ్, కొచ్చెర్ల జోసెఫ్, వినయ్, భవాని, శ్రీలక్ష్మీ, ప్రసాద్, శ్యాం, ప్రవీణ్ కుమార్, వెంకటేష్, దుర్గ, అరుణ్, పుష్కల్ పాల్గొన్నారు.

## సొసైటీ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు



*కొత్తగూడెం, జూన్ 2 - (ప్రభాతవార్త):*
కొత్తగూడెం సొసైటీ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ పండ్ల సారయ్య, డైరెక్టర్లు బండి అమృతరావు, గుగులోత్ చందర్, కర్నాటకపు రాంచందర్‌రావు, పోటు వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పదేండ్ల పండుగ

*కొత్తగూడెం లీగల్, జూన్ 2 - (ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మరమ్మతులు చేసిన లైబ్రరీహాల్‌ను పునఃప్రారంభించారు. అనంతరం బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ... మన బాష, యాస కోసం , సంస్కృతి కోసం మన స్వయం పరిపాలన అధికారం కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు గొల్లపూడి భానుమతి, బత్తుల రామారావు, సాయిశ్రీ, వి.శివనాయక్, లా ఆఫీసర్లు ఏపూరి బాబురావు, పోసాని రాధాకృష్ణమూర్తి, వెలగలనాగిరెడ్డి, రావి విజయకుమార్, పీవీడీ లక్ష్మీ, విశ్వశాంతి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు



*రుద్రంపూర్, జూన్ 2 - (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామవరం కాంగ్రెస్ కార్యాలయంలో ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ జెండాను ఆవిష్కరించారు. ఎంతో మంది విద్యార్థుల ప్రాణ త్యాగాల ఫలితమే ఈ తెలంగాణ అని, వారందరినీ గురునత చేసుకొని ఒక నిమిషం మౌనం పాటించారు. తొలి మలి దశ ఉద్యమాలలో, సకల జనుల సమ్మె కాలంలో ఈ ప్రాంతంలో ఉన్న కార్మికులు, యువజన విద్యార్థుల పాత్ర అమోఘం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జానీపాషా, హుస్సేన్, హరిసింగ్, సత్యరాజు, నారాయణ, రెడ్డి శ్రీను, ఎస్‌కే లాల్ మహ్మద్, బోలా సింగ్, సారంగపాణి, ఆయుబ్, బాబు, కొమరయ్య, శ్రీనివాస్ నాయక్, రాహుల్ రెడ్డి, నాగరాజు, అబ్బాస్ ఆలీ, మోహన్, రేవంత్, గణేష్, జి.కుమార్, వాలీ, గోపి కుమారస్వామి, పోశం శ్రీనివాస్, రంగినేని వెంకటేశ్వర్లు, శంకర్‌లు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పూర్వ విద్యార్థికి సన్మానం

*రుద్రంపూర్, జూన్ 2 - (ప్రభాతవార్త):*
రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన ఎక్రముద్దీన్ గత 30 సంవత్సరాలుగా దేశ రక్షణ రంగంలో సైనికునిగా సేవలందించి మే 31న పదవీ విరమణ పొందారు. సైనిక వృత్తిలో ఉండి రిటైర్డ్ అయిన రుద్రంపూర్‌కు చెందిన ఎక్రముద్దీన్‌ను పూర్వ విద్యార్థులు, క్లాస్‌మెట్స్, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిలక రాజయ్య, చంద్రశేఖర్, నర్సింగరావు, శ్రీనివాస్, డేవిడ్‌రాజు, శేషంరాజు, ఆంజనేయులు, జి.శ్రీనివాస్, కృపాల్, సాయినాథ్, రమేష్, రవి, సుదర్శన్, భీముడు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఉద్యమకారులకు సన్మానం



*కొత్తగూడెం టౌన్, జూన్ 2 - (ప్రభాతవార్త):*
1969 తొలి దశ ఉద్యమకారుల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో తొలిదశ ఉద్యమంలో మరణించిన దస్తగిరి, రాంచందర్‌లకు ఘన నివాళులర్పించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఉద్యమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేజీవీస్ మాథ్యూస్ ఆధ్వర్యంలో ఈ



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా 1969 పోలీసుల కాలునపల్లో గాయపడి కోలుకున్న మదనయ్యను శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలోఉద్యమకారులు రాంచందర్, కందుకూరి బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, జానీపాషా, కందుకూరి మదనయ్య, దేవసాని నాగయ్య, రాజయ్య, గౌస్‌పాషాలు పాల్గొన్నారు.

## సూర్యప్రకాష్‌రావు మృతికి జెడ్పీచైర్మన్ సంతాపం



*కొత్తగూడెం అర్బన్, జూన్ 2 - (ప్రభాతవార్త):*
పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, గురుస్వామి నంబుదూరి సూర్యప్రకాశరావు శనివారం రాత్రి గుండెపోటుతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మరణించారు. విద్యానగర్ కాలనీలోని ఆయన స్వగృహంలో ఉన్న మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆళ్ల మురళి పాల్గొని నివాళులర్పించారు.

## అమరవీరులకు నివాళులర్పించిన కంచర్ల

*కొత్తగూడెం టౌన్, జూన్ 2 - (ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు

<u>*పాల్వంచ టౌన్, జూన్ 2 - ప్రభాతవార్త:*</u>



బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. జిల్లాఅధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వదనద తెలంగాణ ఉద్యమ సమయంలో అసువులు బాసిన అమరవీరులను స్మరిస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నాయక్, విజయ్, అశోక్, రాంబాబు, కృష్ణ, జలీల్, ఖమురుద్దీన్, కిరణ్, రమేష్, సీతారాములు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు



<u>*పాల్వంచ టౌన్, జూన్ 2 - ప్రభాతవార్త:*</u>

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు పాల్గొని కేక్ కట్ చేశారు. సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, ఐఎన్టీయూసీ నాయకులు జలీల్, కాల్వ భాస్కర్, జమ్ముల సీతారంరెడ్డి, బట్టు మురళి నాయక్, బద్ది కిషోర్, దొప్పలపూడి సురేష్, చింతానాగరాజు, గద్దల రమేష్, ఖాజామియా, బీఎన్ చారీ, కొమర్రాజు విజయ్, ఆవుల మధు, బాబు, లక్ష్మీరెడ్డి, ఓలపలిలన రాంబాబు, కట్టా సోమయ్య, సాంబయ్య, రాము నాయక్, బాలు నాయక్, నల్లమల సత్యం, కిలారు నాగ మల్లేశ్వరరావు, భార్గవ్, నందిని, బాలు నాయక్, సూర్య, రఫీ, వేమా రాంబాబు, వజ్రమ్మ పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు





<u>*కొత్తగూడెం సింగరేణి, జూన్2 - ప్రభాతవార్త:*</u>

సింగరేణి ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం కొత్తగూడెంలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో సంస్థ డైరెక్టర్(ఈఅండ్ఎం)డి.సత్యనారాయణ జాతీయపతాకాన్ని ఆవిష్కరించి, జాతీయగీతాన్ని ఆలపించారు. కార్యాలయం సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలదండను వేశారు. అనంతరం ప్రకాశం మైదానం నుంచి బస్టాండ్ వరకు నిర్వహించిన తెలంగాణ రన్ కార్యక్రమంలో సీఎండీ ఎన్.బలరామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జీఎంలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## చౌదరి ఆశయం కోసం పోరాడుదాం

<u>*వేంసూరు, జూన్ 02, ప్రభాతవార్త:*</u>



నమ్మిన ఎర్రజెండా సిద్దాంతం కోసం తుదిశ్వాస వరకు పోరాడిన మహనీయుడు కామ్రేడ్ టీవీ చౌదరి అని ఆయన ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పని చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం వేంసూరులో టీవి చౌదరి నాల్గవ వర్దంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదినారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ టివి చౌదరి ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా,రాష్ట్ర పార్టీ నాయకుడిగా, రైతు సంఘం నాయకుడిగా పలు ఉద్యమాలకు నాయకత్వం వహించి ఉద్యమాల్లో పనిచేశారని ఈ సందర్బంగా ఆయన చేసిన ప్రజా సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు రంజాన్ బి, యువజన సమాఖ్య నాయకులు ఎస్‌కె. హమీద్, చెన్నారావు, సుజాత, రాములమ్మ, అంజమ్మ,సైదాబీ, సత్తెమ్మ, శ్రావణి, లక్ష్మి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



<u>*చండ్రుగొండ, జూన్ 2 - ప్రభాతవార్త:*</u>

పదవ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఆదివారం చండ్రుగొండ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బానోత్ పార్వతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మాచినేని రవి, చండ్రుగొండ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో అశోక్, బెండాలపాడు గ్రామ పంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న, సీడీపీవో కార్యాలయంలో సీడీపీవో నిర్మలజ్యోతి, అటవీశాఖ కార్యాలయంలో ఫారెస్టు రేంజర్ సీహెచ్ ఎల్లయ్య, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కనకం తనూజ, పశువైద్యశాలలో డాక్టర్ సీతారాం, పంచాయతీ కార్యాలయాల్లో ఆయా స్పెషల్ ఆఫీసర్లు, జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

## మండలంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు



<u>*జూలూరుపాడు, జూన్ 2 - ప్రభాతవార్త:*</u>

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో ఆదివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వేడుకలను జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకాలను ఎగురవేశారు. సర్కిల్ కార్యాలయంలో సీఐ ఇంద్రసేనారెడ్డి, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ ప్రసాదరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లావుడ్యా సోనీ జాతీయపతాకాలను ఎగురవేశారు. సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, ప్రభుత్వ పాఠశాలలు పంచాయతీ కార్యాలయాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలపై త్రివర్ణ పతాకాలు ఎగురవేశారు. రేంజర్ ప్రసాదరావు మాట్లాడుతూ... మండల ప్రజలకు అటవీశాఖ తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఆకాంక్ష అయిన నీళ్లు, నిధులు, నియామకాలు పూర్తి స్థాయిలో సాధించి అన్ని వర్గాల ప్రజలు రైతులు, కార్మికులు, విద్యార్థులు అన్ని వర్గాల ప్రరజలు సుఖ సంతోషాలతో గడపాలని అన్నారు. తహసీల్దార్ స్వాతి బిందు, ఎస్సై జీవన్‌రాజు, ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలకు సాయిఎక్స్‌లెన్స్ విద్యార్థి ఎంపిక



<u>*జూలూరుపాడు, జూన్ 2 - ప్రభాతవార్త:*</u>

ఏకలవ్య పాఠశాలలో ఆరవ తరగతి ప్రదేశానికి జరిగిన పరీక్షలో స్థానిక సాయిఎక్స్‌లెంట్ పాఠశాల విద్యార్థి మూడ్ జోషి చౌహాన్ ఉత్తీర్ణత సాధించి ప్రవేశానికి ఎంపికయ్యాడు. ఎంపికైన విద్యార్థిని ఎంపీడీసీ పెండ్యాల రాజశేఖర్ అభినందించారు. కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్‌ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆరబోయిన హుస్సేన్, చిట్టిబాబు, దుర్గారావు, నరేష్, సోదు పాల్గొన్నారు.

## ఈ నెల 6 నుంచి సహకార సంఘాలకు ఎన్నికలు

<u>*కొత్తగూడెం, జూన్ 2 - ప్రభాతవార్త:*</u>

జిల్లాలోని వివిధ సహకార సంఘాలకు ఈ నెల 6 నుంచి 19వ తేదీ వరకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ తెలిపారు. జిల్లాలోని 2 పరపతి సహకార సంఘాలు, 1 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు, 3 లేబర్ కాంట్రాక్టు సహకార సంఘాలకు, 2 కల్లు గీత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. మిగిలిన సంఘాల ఎన్నికలను దశల వారీగా నిర్ణీత గడువులోపల నిర్వహించనున్నట్లు చెప్పారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



<u>*రుద్రంపూర్, జూన్ 2 - ప్రభాతవార్త:*</u>

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పీవీకే 5 షాఫ్ట్, ఏరియా టీబీజీకేఎస్ కార్యాలయం, కార్పొరేట్ టీబీజీకేఎస్ కార్యాలయంలో ఆవిర్భావం సందర్భంగా పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం,చ గడప రాజయ్య, ఇంచార్జి తుమ్మ శ్రీనివాస్, సూరిబాబు, తొగరు రాజశేఖర్, సంజీవరావు, గౌస్, మొయినుద్దీన్, ఖాజాబక్ష్, షమ్మీ,షరీఫ్, సూరజ్, సూర్యనారాయణ, శివ, శ్రీనివాస్, లచ్చిరాం, చంద్రయ్య, మహేష్, రాము, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





<u>*రుద్రంపూర్, జూన్ 2 - ప్రభాతవార్త:*</u>

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు ఘనంగా జరిగాయి. ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొని రుద్రంపూర్ మార్కెట్ ఏరియా నుంచి అమరవీరుల స్థూపం వరకు తెలంగాణ రన్





మొదటిగా ప్రారంభించారు. అనంతరం అమరవీరుల స్థూపంవద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ తల్లికి, అంబేద్కర్, జయశంకర్‌లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా గనులు, డిపార్ట్‌మెంట్‌లలో పీవోలు, ఏజెంట్, మైన్, డిపార్ట్‌మెంట్ అధిపతులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేవా అద్యక్షురాలు మధురవాణి శాలెంరాజు, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నుంచి మల్లికార్జున్, ప్రాతినిధ్య సంఘం నుంచి ఎండీ రజాక్, పాల్గొన్నారు.

## సొసైటీ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు

<u>*పాల్వంచ, జూన్ 2 - ప్రభాతవార్త:*</u>



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్లు పూర్తి అయిన సందర్భంగా పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం సొసైటీ కార్యాలయం ఎదుట డీసీఎంఎస్ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రాంమోహన్‌రావు, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు, జరబన సీతా రాంబాబు, సొసైటీ సీఈవో లక్ష్మీనారాయణ, సిబ్బంది సురేందర్‌రెడ్డి, లక్ష్మీ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతిలో సింగరేణి సంస్థ పాత్ర కీలకం





**- మణుగూరు ఏరియాను అగ్రభాగాన నిలపాలి**

**- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఏరియా ఇన్‌చార్జి జీఎం లక్ష్మిపతిగౌడ్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావదినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం తాళ్లపల్లి లక్ష్మిపతిగౌడ్ పీవీకాలనీలోని తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళి ఆర్పించారు. అక్కడ నుంచి నేరుగా పీవీ కాలనీ క్రాస్ రోడ్డు హన్‌మాన్ టెంపుల్ వద్ద అమరవీరుల స్థూపం వరకు తెలంగాణ రన్ నిర్వహించారు. అక్కడ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పుష్పాంజలి ఘటించి నివాళిలు అర్పించారు. అక్కడి నుండి జీఎం కార్యాలయానికి చేరుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలవనుందన్నారు. సింగరేణి సంస్థ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సింగరేణి సంస్థ సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో సంస్థ సీఅండ్ఎండీ ఎన్.బలరాం సారథ్యంలో ఎంతగానో పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. సింగరేణి సంస్థ ఇతర రాష్ట్రాలకు విస్తరిస్తూ విద్యుత్ ఉత్పాదక రంగంలో సత్తా చాటడమే కాకుండా రక్షణ, పర్యావరణ విభాగాల్లో అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సొంతం చేసుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. 2024-25 సంవత్సరానికి మణుగూరు ఏరియాకు నిర్దేశించిన 127.6లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సమిష్టికృషితో సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్, ఏరియా ఇంజనీరు నర్సిరెడ్డి, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, కేపీయూజీ పీవో వీరభద్రరావు, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎంలు సలగల రమేష్, కె.వెంకట్రావు, శ్రీనివాసమూర్తి, పీకేఓసీ ప్రాజెక్టు ఇంజనీర్ వీరభద్రుడు, సెక్యూరిటీ అధికారి అబ్దుల్‌షబ్బీరుద్దీన్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు రామనర్సయ్య, కృష్ణంరాజు, సీఎంవోఏఐ మణుగూరు బ్రాంచి అధ్యక్షులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## జెడ్పీ క్యాంపు కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు

**కొత్తగూడెం, జూన్ 2 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలను జెడ్పీ కార్యాలయంలో, తన క్యాంపుకార్యాలయంలో చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1956 సంవత్సరంలో భాషా ప్రయుకనత రాష్ట్రాలు ఏర్పడిన సందర్భంలో రెండు తెలుగు రాష్ట్రాలు కలిపి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పాటు చేసినప్పుడు ఆరు సూత్రాల అమలు ఒప్పందం జరిగిందని, కానీ ఆరు సూత్రాల్లో ఏ ఒక్కటి అమలు జరగకపోవడంతో 1969 సంవత్సరంలో మళ్లీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలనే డిమాండ్‌తోనాన్ ముల్కీ, గోబ్యాక్ అనే నినాదంతో తెలంగాణ ఉద్యమం మరొకసారి ఊపందుకొని అప్పటి నుంచి ఇప్పటి వరకు దశలవారీగా ఉద్యమాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఉమ్మడి పోరాటాలను సాగించారన్నారు. ఈ ఉద్యమంలో అసువులు బాసిన వారి ప్రాణ త్యాగాల ఫలితమే నేడు తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రసూనరాణి, జూలూరుపాడు జెడ్పీటీసీ భూక్యా కళావతి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, డీఈ సత్యనారాయణ, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటారు: కొత్వాల

**పాల్వంచ టౌన్, జూన్ 2 - ప్రభాతవార్త:**

ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ రాష్ట్ర ప్రజలకు దేవత అని, ప్రజలందరూ ఆమెకు రుణపడి ఉంటారని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్లు పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వ ఉత్సవాలు జరుపుకున్నారు. అయ్యప్ప నగర్‌లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. అమరవీరుల స్థూపానికి నివాళులరినపంచారు. ఈకార్యక్రమంలో యర్రంశెట్టి ముత్తయ్య, బద్ది కిషోర్, లఅయితా గంగాధర్, తుమ్మల శివారెడ్డి, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, జమ్ముల సీతారాంరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కాల్వ భాస్కర్, దొప్పలపూడి సురేష్, చింతా నాగరాజు, మిర్యాల కమలాకర్, కాపర్తి వెంకటాచారీ, సాదం రామకృష్ణ, బత్తుల వెంకటేశ్వరరావు, కందుకూరి రాము, భూక్యా గిరి ప్రసాద్, పాబోలు నాగేశ్వరరావు, చాంద్‌పాషా, మధు, పులి సత్యనారాయణ, నల్లమల సత్యం, భువనసుందర్‌రెడ్డి, కాపా శ్రీను తదితరులుప పాల్గొన్నారు.





## కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన రిటర్నింగ్ అధికారుల బృందం

**ఖమ్మం,జూన్ 2, ప్రభాతవార్త:**

ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఖమ్మం లోక్‌సభ సాదారణ ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లను ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఖమ్మం లోక్‌సభ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.సంజయ్, జి.కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్‌భట్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌లతో కలిసి ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కౌంటింగ్ హాళ్ల టేబుళ్ల ఏర్పాట్లు, సిబ్బంది,ఏజెంట్ల ప్రవేశం తదితర ఏర్పాట్ల గురించి రిటర్నింగ్ అధికారి,పరిశీలకులకు వివరించారు. ఈవిఎంస్ట్రాంగ్ రూంల నుండి కౌంటింగ్ హాల్‌కి ఈవిఎంల రవాణాకు పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. సజావుగా కౌంటింగ్‌కి అన్ని చర్యలు చేపట్టినట్లు రిటర్నింగ్ అధికారి అన్నారు. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్‌సురభి, బి.సత్యప్రసాద్, డి.మదుసూదన్ నాయక్, ఎం.రాజేశ్వరి, గణేష్, రాజేందర్, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**- జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, జూన్ 2 - ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఎగురవేసి జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. సంఘ విద్రోహక శక్తులపట్ల కఠినంగా ఉంటూ సామాన్య ప్రజలలో భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందిస్తున్నామని అన్నారు. అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేసి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ



పోలీసుశాఖకు మంచి పేర్లు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయి మనోహర్, ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్, డీఎస్పీలు రెహమాన్ సతీష్‌కుమార్, మల్లయ్యస్వామి, సీఐలు వెంకటేశ్వర్లు, నాగరాజు, కరుణాకర్, రమేష్, శివ ప్రసాద్, సత్యనారాయణ, ముత్యం రమేష్, ఆర్ఐలు సుధాకర్, రవి, నరసింహారావు, కృష్ణారావు, లాల్ బాబు, నాగేశ్వరరావు, ఎస్సైలు, పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 25వ డివిజన్‌లో జాతీయ పతాకావిష్కరణ

**కార్పొరేషన్, జూన్ 2, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం రాష్ట్ర ముఖ్యమంత్రి యనముల రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు దశాబ్ది ఉత్సవాల్లో సందర్భంగా వడ్డెబోయిన నరసింహారావు ఆద్వర్యంలో 25వ డివిజన్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ గావించారు. అనంతరం కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ పిలుపు మేరకు తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసి ప్రజలకు మంచి ప్రజా పరిపాలన అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ నాగిశెట్టి రాధాకృష్ణ, ఎస్‌కె ఖాజా నగర కాంగ్రెస్ నాయకులు ఎం.నాగభూషణం, బండారు శ్రీనివాసరావు, ఏరువ కృష్ణమూర్తి, ఎలగందుల శ్రీనివాసరావు, సంపటం నరసింహారావు, కొలికపొంగు రమేష్, అప్పిరెడ్డి రాకొండే కృష్ణ, చల్లా మోహనరావు, మహంకాళి చంద్రశేఖర్, మహిళలు చుంచు మంగమ్మ, లతీఫ్ బి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలి

**గత ప్రభుత్వ తప్పిదాలే ఓటమికి కారణం**

**టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**

**ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు**



**ఖమ్మం, జూన్ 2, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు అట్టహాసంగా ఆవిష్కరించారు. ఆదివారం జరిగిన ఈ వేడుకలకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల్లో కొన్నింటిని పరిష్కరించినప్పటికి ప్రధాన సమస్య అయిన జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల విషయంలో అనేకమార్లు హామీలు ఇచ్చి, చివరకు బీఆర్ఎస్ ఆవిర్భావ ఖమ్మం సభలో నలుగురు ముఖ్యమంత్రులు లక్షలాది మంది ప్రజల మధ్య నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నెల రోజుల్లో ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు నాటి మంత్రులు పువ్వాడ, హరీష్‌రావులతో కలిసి హామీ ఇచ్చి మోసం చేశారని, అదే విధంగా తెలంగాణ ఉద్యమకారులను అణచివేచి మోసగాళ్లకు పదవులు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ తప్పిదాలే నేటి ఓటమికి కారణమని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తోందని వెంటనే పరిష్కరించాలని కోరారు. లేని యెడల జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పరిష్కారం కోసం మరో పోరాటానికి సిద్దం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందని అందులో ముఖ్యంగా జర్నలిస్టులు ఉద్యమకారులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఉద్యోగులు, కార్మికులు సకలసబ్బండ వర్గాలు ఐకమత్యంతో చేసిన పోరాట పటిమ మరువలేనిదన్నారు. అనంతరం టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టులు తెలంగాణ అమరవీరుల స్థూపం వద్దకు ర్యాలీగా వెళ్లి అమరవీరులకు ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, పిన్ని సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా, జిల్లా కార్యదర్శి మందుల ఉపేందర్, నగర ప్రధాన క్యాదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కిగోపి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష ఆశోక్, మహిళ సీనియర్ జర్నలిస్ట్ వంగూరి ఈశ్వరి, భారతి, తిరుపతిరావు, వల్లూరి సంతోష్, ముత్యాల కోటేశ్వరరావు, ఉత్కంఠం శ్రీనివాస్, పి.పానకాలరావు, బండికుమార్, వెంకట కృష్ణారావు, ఖాసీం, అంతోటి శ్రీనివాస్, యాదగిరి, నాగేశ్వరరావు, జీవన్‌రెడ్డి, మందుల వెంకటేశ్వర్లు, గెంటెలకుమార్, వెంకటేశ్వర్లు, వెంకట్, వెంకటేష్, పులిశ్రీను, వెంపటినాయుడు, రమేష్,వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీదర్, శివకృష్ణ, శ్రీనివాసరావు, శ్రీనివాస్, మురళి, సంపత్, మహేష్, ఉపేందర్, యాదగిరి, గుండు శ్రీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రఘునాథపాలెం, జూన్ 2, ప్రభాతవార్త:**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. రఘునాథపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి భూక్య గౌరీ జాతీయ జెండాను ఎగరవేశారు. తహశీల్దార్ లూదర్ ఫ్రాన్సిస్ సిఐ తుమ్మలపల్లి శ్రీహరి ఎంపిడివో ఆశోక్‌కుమార్, వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కరరావు, మంచుకొండ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాదికారి తెలంగాణ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామపంచాయితీల్లో సర్పంచులు లేకపోవడంతో ఇటీవల నియమితులైన అధికారులు వారి వారి కేంద్రాలకు వెళ్లి ఉదయాన్నే జెండా వందనం నిర్వహించారు. విద్యుత్ కార్యాలయంలో ఏడిఈ సంజీవ్, ఎంఈవో మూడు శ్రీనివాస్, ఎస్ఐ పోగుల సురేష్, కస్తుర్బా గురుకుల బాలికల విద్యాలయంలో కూడా తెలంగాణ ఆవిర్బావ దినోత్సవం సంబరాలు ఉత్సాహంగా జరుపుకున్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన కార్యక్రమాల్లో మండల పరిషత్ పర్యవేక్షణ అధికారి షేక్ జానిమియా, ఎంపిఓ శ్రీనివాసరెడ్డి, ఏపివో పద్మానాయుడు మంచుకొండ రఘునాథపాలెం వి.వెంకటాయపాలెం సొసైటీలో కూడా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి.

## తెలంగాణ ఉద్యమకారులకు పురస్కారం

**తొలిదశ మలిదశ వారికి గుర్తింపు**

**తుమ్మల క్యాంప్ ఆఫీసులో ఆవిర్భావ దినోత్సవం**

**ఉద్యమకారులచే జెండా ఆవిష్కరణ**



**ప్రభాతవార్త ఖమ్మం :**
ఖమ్మం జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా ఉత్సవాల నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ఆవిర్భావాన్ని దృష్టిలో పెట్టుకొని తొలిదశ, మలిదశ, ఉద్యమకారుల్ని ఘనంగా సేవలతో సత్కరించి సన్మానించారు. తొలుత ఉద్యమకారులచే పార్టీ పథకాన్ని ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారులైన అవరపల్లి విద్యాసాగర్‌రావు, సుధాకర్ గులాం జాఫర్ వెంకటేశ్వర్లు, గట్టు రామ్మోహన్ కూతరు వీరన్న అన్న బత్తుల జై జహీరాలను గత ఉద్యమ స్ఫూర్తిని దృష్టిలో పెట్టుకొని గుర్తు చేస్తున్నారు. డిసిసి అధ్యక్షుడు పువ్వాడ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు బాల్స్ లక్షణాలను జావిద్ పోటపల్లి నరసింహరావు, గుప్తా వెంకటేశ్వరరావు మంజుల నరేందర్ దొబ్బల సౌజన్య, చావా మాధురి, నారాయణరావు, వూరుకొండ చంద్రక, సీతక్క, బాల గంగాధర్ తిలక్, కమర్తపు మురళి, మలీదు జగన్, మదూరు ప్రసాద్, అంజిరెడ్డి కొప్పెర ఉపేందర్ గజ్జల వెంకన్న, పల్లెబోయిన భారతీయ చంద్రయ్య, తుంపాల కృష్ణమోహన్, బాణాల లక్ష్మణ్, ఏలూరు వెంకటేశ్వర్లు, చోటే బాబా, మదురి సైదారావు, పాలకుర్తి నాగేశ్వరరావు, ప్రతాపరెడ్డి, మామిడిపల్లి రాంబాబు, నాయకులు కార్యకర్తలు పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్



## ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**ఖమ్మంలీగల్, జూన్ 2, ప్రభాతవార్త:**
ఖమ్మం కోర్టు ప్రాంగణంలో ఖమ్మం బార్ ఆసోసియేషన్ ఆద్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది అమరుల త్యాగ ఫలితమే ఈ తెలంగాణ అని ఈ తెలంగాణ అభివృద్ది కోసం మనం పాటుపడాలని కోర్టుకు వచ్చే కక్షిదారులకు సత్వర న్యాయం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బార్ ఆసోసియేషన్ అద్యక్షుడు నెరెళ్ల శ్రీనివాసరావు, న్యాయాధికారులు కె.ఉమాదేవి, వి.అరుణ, ఎం.అర్చనా, బి.రజని, కె.దీపా,వి.మాధవి, ఎం.కల్పన, ఆర్.శాంతిలత, డి.రామప్రసాద్,కె.వి.చంద్రశేఖర్‌రావు, బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, కోర్టు సిబ్బంది, బార్ ఆసోసియేషన్ కార్యదర్శి చింతనిప్పు వెంకట్, తన్నీరు లలిత, కార్యవర్గం సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

**కార్పొరేషన్, జూన్ 2, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం నందు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా ఉద్యోగులు సహకరించాలని కోరారు.ఉద్యోగులకు, నగర ప్రజలకు రాష్ట్ర ఆవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు కమీషనర్ ఆదర్శసురభి సహాయ కమీషనర్ సంపత్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్ భట్‌ని కలిసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూన్ 2, ప్రభాతవార్త:**



వైరా, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ల ఎన్నికల కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్‌కృషన్ భట్‌ని ఆదివారం ఆఫీసర్స్ గెస్ట్‌హౌజ్‌లో మర్యాద పూర్వకంగా ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ కలిశారు.




# అత్యంత ఘనంగా ఆవిర్భావ దినోత్సవం



*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2 :*
మణుగూరు మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పలు రాజకీయ పార్టీలు, యూనియన్లు, అసోసియేషన్ల కార్యాలయాల్లో ఆయా పార్టీల అసోషియేషన్ల నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాఘవరెడ్డి, మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐ సతీష్‌కుమార్, కోర్టు ఆవరణంలో మెజిస్ట్రేట్ సూరిరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కారం విజయకుమారి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్, జీఎం కార్యాలయంలో ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మీపతిగౌడ్, బీటీపీఎస్ నందు సీఈ బిచ్చన్నలు జాతీయ జెండాలు ఎగురవేశారు. సొసైటీ కార్యాలయంలో పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు సీపీఐ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షులు జంగం మోహన్‌రావులు జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా మణుగూరు ఏరియా కార్మికసంఘాల కార్యాలయాల వద్ద ఆయా యూనియన్ల అధ్యక్షులు జెండాలు ఎగురవేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, అసోసియేషన్లు, యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జీవీకి ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులు జీవీని ఘనంగా సన్మానించారు. ఆయనతోపాటు గుడికందుల రాజేంద్రప్రసాద్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపం వద్ద ఘననివాళులు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2 :*



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మణుగూరు మండలం పీవీకాలనీ క్రాస్‌రోడ్డు నందుగల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు వలసాల వెంకటరామారావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, నాగుల్‌మీరా, ఎడ్ల శ్రీనివాస్, పున్నం భిక్షపతి, రుద్ర నాగరాజు, వుంద్రు లక్ష్మీనారాయణ, పిల్లె రాబిన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*పినపాక, జూన్ 02, ప్రభాతవార్త*
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, సీతంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి , మండల పంచాయతీ అధికారి శ్రీనివాసరావులు పాల్గొని అమర వీరులు నివాళ్లర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా పంచాయతీ ప్రత్యేక అధికారులు, ప్రభుత్వ పాఠశాలల్లో, పలు రాజకీయ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. అమరుల త్యాగాలు గుర్తు చేసుకుని వారికి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాఘవరపు రామకృష్ణ; వ్యవసాయ విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ, వీరభద్రం, వెలుగు క్రాంతి సిబ్బంది, వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, ఎంపిటిసిలు చింతపంటి సత్యం, కాయం శేఖర్, పలు ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు కరకగూడెంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు.ఎంపీపీ రేగా కాళిక,అధికారులు తెలంగాణ తల్లి,ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలు మాలలు వేసి,జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. తాహసీల్దార్ నాగప్రసాద్,ఎంపీడీవో వెంకటేశ్వరావు,ఎస్సై ఎ రాజేందర్ రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## చింతిర్యాల ఇసుకర్యాంపునకు ట్రెంచ్ తవ్వించిన అధికారులు

*అశ్వాపురం,జూన్02,ప్రభాతవార్త.*



మండలంలోని చింతిర్యాల ఇసుకర్యాంపు నుండి రాత్రివేళలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నారన్న విషయం తెలుసుకున్న తహశీల్దార్ బి స్వర్ణ శనివారం రాత్రి ట్రాక్టర్లు గోదావరినదిలోకి దిగకుండా ట్రెంచ్ తవ్వించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇసుక అక్రమంగా తరలించేవారిపై చర్యలు చేపడతామన్నారు.ట్రెంచ్ తవ్వించినవారిలో ఆర్ఐలు రాజేశ్వరరావు నాగమణి వున్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను సన్మానించిన కాంగ్రెస్‌శ్రేణులు

*అశ్వాపురం,జూన్02,ప్రభాతవార్త.*
రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యమకారులను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవవేడుకలలో తెలంగాణ రాష్ట్రసాధన కోసం మలిదశ ఉద్యమంలో పాల్గొన్న పొడియం నరేందర్ మారోజు కృష్ణమాచారిని శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి భిక్షమయ్య ఎంపీపీ ముత్తినేని సుజాత పార్టీ సీనియర్‌నాయకులు గాదె కేశవరెడ్డి కాకా రాములు ఒరుగంటి రమేష్ ముత్తినేని శ్రీనివాసరావు బానోతన సదర్‌లాల్ కొండబత్తుల ఉపేందర్ చెంచల రాము నర్సింహారావు పాల్గొన్నారు.



# అమరవీరుల ఆశయాలు సాధిద్దాం

- పదేళ్లలో ఆచరణకు నోచుకోని ప్రజా ఆకాంక్షలు
- ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం
- తెలంగాణ తల్లికి పూల మాల వేసి అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2 :*
అన్ని రంగాల అభివృద్దిలో రాష్ట్రం దూసుకెళ్లనుందని, అభివృద్ది సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని, తెలంగాణ అమరవీరుల ఆశయాలను సాధిద్దామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవరతణ దినోత్సవ వేడుకల్లో భాగంగా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి అనంతరం పీవీకాలనీ క్రాస్‌రోడ్డు నందు గల అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ ఆశయాలు, ఏ ఆకాంక్షల కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు



పాటుపడ్డారో ఆవి గత పది సంవత్సరాలుగా ఆచరణకు నోచుకోలేదన్నారు. నాటి పాలకుల నియంత పోకడలను నిరశిస్తూ ప్రజలు గత ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి పట్టంకట్టారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ పాలన మొదలైన తర్వాత ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నారన్నారు. ఈ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ఏకైక ఎజెండాగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కొనసాగుతుందన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్పంచుకున్న ప్రతిఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, శివసైదులు, జీవీ, జి.రాజేంద్రప్రసాద్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ అవిర్భావ దశాబ్ది ఉత్సవాలు

ఇల్లందు,అర్బన్,జూన్, ప్రభాతవార్త2: ప్రత్యే తెలంగాణ ఏర్పాటు జరిగి ఈ ఏడాదితో 10 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగ ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది



ఉత్సవాలును పట్టణం మండలంలో అన్ని రాజకీయ పార్టీలు,అన్ని శాఖల అధికారులు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ అధికారులు వారివారి కార్యాలయల్లో జాతీయజెండాను అవిష్కరించారు.మున్సిపల్ కార్యాయలయంలో చైర్మన్ దమ్మాలపాటి



వెంకటేశ్వరరావు,డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ చంద్రభాను,మండల కార్యాలయంలో



ఎంపీడీఓ ధన్‌సింగ్,తహశీల్ధార్ కార్యాలయంలో తహశీల్ధార్ రవి ఇతర శాఖలల్లో శాఖల భాద్యులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇదిఇలా ఉండగ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ నాయకులు,టీడీపీ నాయకులు,బిఆర్ఎన్ కౌన్సిలర్లు వేరువేరుగా విగ్రహానికి పూలమాల



వేసితెలంగాణ ఉద్యమ జరిగిన తీరు.ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసి వారిని స్మరించుకుంటు వారికి నివాళిలర్పించారు.ఈ కార్యక్రమంలో అయా పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ప్రగతిపథం దిశగా అడుగులు వేయాలి:సింగరేణి సీఎండీ బలరామ్

కొత్తగూడెం సింగరేణి, ప్రభాతవార్త: అన్నిరంగాల్లో అణచివేతల నుంచి తెలంగాణ స్వేచ్ఛను దిశగా అడుగులు వేసిందని, రాష్ట్ర సాధనలో ప్రజలతో పాటు సింగరేణి కార్మికులు ఎంతో కృషి చేశారని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం ప్రకాశం మైదానంలో నిర్వహించిన వేడుకలకు ఆయనను ముఖ్యఅతిథిగా ఎస్అండ్‌పీసీ సిబ్బంది, స్కాట్ కలర్‌పార్టీ ఆయనను వేదిక వద్దకు సాదరంగా తీసుకువచ్చాయి. సీఎండీ జాతీయజండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కుటుంబసభ్యులకు కార్మిక సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలను తెలియజేశారు. సీఎండీ మాట్లాడుతు సింగరేణి కార్మికుల సంఘీభావంతో సకలజనుల సమ్మె ఫలవంతందిశగా అడుగులు పడ్డాయన్నారు. ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. గత మార్చినెలతో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో సంస్థ చరిత్రలో రికార్డుస్థాయిలో 700లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి, రవాణాను సాధించామన్నారు. రూ.37,500కోట్ల టర్నోవర్‌ను సాధించి నూతన రికార్డును సాధించామన్నారు. అనూహ్యంగా పెరుగతున్న డిమాండ్‌కు తగినట్లుగా బొగ్గును సరఫరా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒడిస్సాలోని నైని బొగ్గు బ్లాక్ నుంచి త్వరలో ఉత్పత్తిని ప్రారంభిస్తున్నామన్నారు. ఆ గనుల నుంచి యేడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తికి ప్రణాళికలను చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెంలోని వీకే ఉపరితగని, రామగుండం కోల్‌మైన్స్, ఇల్లెందులో రొంపేడు ఉపరితల గని, బెల్లంపల్లి ఏరియాలో గోల్లేటి ఉపరితల గనులను ఈ యేడాది ప్రారంభించనున్నట్లు తెలిపారు. బొగ్గు ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పత్తిదిశగా చేస్తున్న కృషిని వివరిస్తు మంచిర్యాల జిల్లా







జైపూర్ వద్ద 1200మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రానికి అదనంగా మరొక 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పాదకతలో ప్రస్తుతం లక్ష్యం 300మెగావాట్లు కాగా, దానిని 2వేల మెగావాట్లకు చేర్చేలా ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు. ఇల్లెందు మూతపడిన జేకేఓసీలో నీటిని వినియోస్తు 100మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు. ఎత్తైనా కొండలపై విండ్ ఎనర్జీకి అధ్యయనం ప్రారంభమైందన్నారు. మణుగూరులోని పగిడేదరు వద్ద వేడి నీటి వనరులతో జియో థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఉత్పత్తిలోని భారీ యంత్రాలను వినియోగాన్ని పెంచితే 20శాతం ఉత్పత్తి పెరిగే అవకాశం ఉందన్నారు. నిర్దేశించుకున్న 720లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించాలని ఆదిశగా సమిష్టి కృషి జరగాలని ఆశిస్తున్నామన్నారు. ఉత్పత్తిపై మీరు దృష్టిని సారిస్తే, సంక్షేమ బాద్యతను సంస్థ చూసు కుంటుందని భరోసాను ఇచ్చారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కృషి చేసిన ఉత్తమ ఉద్యోగులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఈఅండ్ఎం డి.సత్యనారాయణ, జీఎం(సెక్యూరిటీ, పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ(ఎఫ్‌ఏపీ) బిఆర్.దీక్షితులు, ఏఐటియుసి జనరల్ సెక్రటరి రాజ్‌కుమార్, ఐఎన్‌టీయుసీ జనరల్ సెక్రటరి త్యాగరాజన్, సీఎంఓఏఐ ఉపాధ్యక్షులు పొనుగోటి శ్రీనివాస్, కార్పొరేట్ పరిధిలోని జీఎంలు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**-ఉత్తమ ఉద్యోగులు వీరే:**

ఒల్లసాని నవనీత సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బెల్లంపల్లి ఏరియా

మన్నెపల్లి శేఖర్ సర్వే ఆఫీసర్ ఆర్‌కే.ఓసీపీ మందమర్రి ఏరియా

కోట వెంకటరాము డీవైఎస్ఈ(ఎస్ఎంఎంసీ) ఆర్‌కె.7ఇంక్లైన్ శ్రీరాంపూర్ ఏరియా

గరిమెళ్ళ శివప్రసాద్ ఎస్ఈ(సివిల్) ఎన్‌టీపీసీ,

నాంపల్లి జగన్‌మోహన్ ఫిట్టర్, ఏరియా వర్క్‌షాప్ ఆర్‌జీ1 ఏరియా,

బి.చంద్రశేఖర్ ఎస్ఈ(ఈఅండ్ఎం), వకీల్‌పల్లి ఆర్‌జీ2 ఏరియా

దండు రాములు డీవై మేనేజర్, ఓసీపీ 1, ఆర్‌జీ3 ఏరియా

పట్టేలా రఘువంశీ ఈఈ(ఈఅండ్ఎం), ఆంధ్రియాల ప్రాజెక్టు

కుంట కుమారస్వామి ఎస్‌డీఎల్ ఆపరేటర్ కేటీకే 1 ఇంక్లైన్, భూపాలపల్లి ఏరియా

అమర్లపూడి రామదాసు, డీవై ఎస్ఈ(ఈఅండ్ఎం), పీకే ఓసీ మణుగూరు ఏరియా

ఆరెం వెంకటేశ్వర్లు డీవైమేనేజర్ జేకే -5 ఓసీ, ఇల్లెందు ఏరియా

బానోత్ అశోక్ ఈపీ ఆపరేటర్ జేవీఆర్‌ఓసీ 2, కొత్తగూడెం ఏరియా

వై.లక్ష్మినారాయణ ఎంవీడ్రైవర్ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ కార్పొరేట్

## అభివృద్ధి పథంలో సింగరేణి : జీఎం

ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త2: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఇల్లందు ఏరియా సింగరేణి అధ్వరయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ జీఎం జాన్‌ఆనంద్ సతీసమేతంగఈ వేడుకల్లో పాల్గొన్నారు.మొదట జీఎం కార్యాయలంలో




జాతీయ జెండాను ఆవిష్కరించి పట్టణంలోని తెలంగాణ విగ్రహం వద్దకు చేరుకోని తెలంగాణతల్లి విగ్రహనికి పూలమాల వేశారు.అనంతరం కోమ్ము డ్యాన్సులు,ఇతర నృత్య ప్రదర్శనల్లో పాల్గొన్నారు.అనంతరం తెలంగాణ మార్చ్ నిర్వహించారు.ఇదిఇలాఉండగ జేకే సింగరేణి గ్రౌండ్ నందు నిర్వహించిన ప్రత్యేక కార్యాక్రమంలో ఏర్పాటు చేసిన స్టాల్స్,సాంస్కృతిక కార్యాక్రమాలను ప్రారంభిం చారు. సింగరేణిలో జరిగిన అభివృద్ధిపై గురించి వివరించారు.అనంతరం పలువురికి బహుమతులను అందజేశారు. కార్యాక్రమంలో సింగరేణి అధికారులు, యుని యన్ నాయకులు, కార్మికులు,వారి కుటుంబసభ్యులు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ప్రజల ఆకాంక్షల మేరకే కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ఎమ్మెల్యే డా.రాఘమయి





సత్తుపల్లి, జూన్ 02, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం కోసం ఆనాడు పెద్ద ఎత్తున పోరాడి ఎంతో మంది అమరులైయ్యారని వారు ఏ ఆశయం కోసం పోరాడారో అమరుల ఆశయాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనుగుణంగా ప్రజా పాలన అందిస్తుందని అదే విధంగా ప్రజల ఆకాంక్షల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా రంజిత పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే డా. రాఘమయి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నాడు తెలంగాణలో ఉవ్వెత్తున రాష్ట్రం కోసం ఉద్యమం కొనసాగుతున్న తరుణంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు మరియు ఆలోచనల మేరకు యుపిఎ చైర్ పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేపి ప్రజల యొక్క చిరకాల కోరిక నెరవేర్చారని ఆమె అన్నారు. తొలి,మలి దశలో సుదీర్ఘకాలం సాగిన

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్పంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి అభినందనలు తెలియజేశారు. ఈ ఆశయాలు, ఆకాంక్షల కోసం ప్రజలు ప్రత్యేక రాష్ట్ర సాధనకు పాటు పడ్డారో గత 10 సంవత్సరాలుగా ఏలిన పాలకులు నియంత పోకడకు నిరశిస్తూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన మొదలయ్యాక రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నారని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చమడే ఏకైన ఎజెండగా ప్రభుత్వం కొనసాగుతుందని ఆమె అన్నారు. ఇంత కాలం వరకు ఉమ్మడి రాజధానిగా కొనసాగిస హైదరాబాదు ఇక నుండి కేవలం తెలంగాణ రాజధానిగా కొనసాగుతుందని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు జరుపుకుంటున్న రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు ఆమె తెలియజేశారు. అదే విధంగా సత్తుపల్లి పట్టణంలోని రింగ్ సెంటర్‌లో అమరవీరుల స్థూపం వద్ద జెండా ఎగరవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్లు కంటె నాగలక్ష్మి, మందపాటి పద్మవతి జ్యోతి, దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, పింగలి శామ్యూల్, కమల్ పాషా, దొడ్డా శ్రీనివాసరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, సీపీఐ నాయకులు దండు ఆదినారాయణ, యోబు, కాంగ్రెస్ నాయకురాలు రజియా, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు,మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, సీపీఎం నాయకులు పాండు,పసుపులేటి నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## సింగరేణిలో రాష్ట్ర అవతరణ వేడకలు

సత్తుపల్లి, జూన్ 02, ప్రభాతవార్త: రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జేవీఆర్, కిష్టారం ఓపెన్‌కాస్టు గనులలో ఆయా ప్రాజెక్టు అధికారులు ప్రహల్లాద్, ఎంవి. నర్సింహారావులు



జెండా ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర అవతరణ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ బుడగం రామకృష్ణ, నర్సింహారావు, వెల్ఫేర్ అధికారులు దేవదాస్, సంధీప్ పాల్గొన్నారు.

# ఎరువులు,వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయి.

## మరో మూడు విక్రయకేంద్రాల ఏర్పాటుకు సిద్ధం - కోపరేటివ్ చైర్మన్ ఎల్లిన రాఘవరావు

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :

మండలంలోని రైతులు నాణ్యమైన ఎరువులు,వరి విత్తనాలు, పొందాలనే సదుద్దేశ్యంతో మండలంలో అధనంగా మరో మూడు విక్రయ కేంద్రాలను కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయుటకు అన్ని విధాలుగా రంగం సిద్ధం చేశామని కోపరేటివ్ చైర్మన్ ఎల్లిన రాఘవరావు ఆదివారం తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆయన ప్రభాతవార్త తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇప్పటివరకు మండలంలోని అన్ని పంచాయితీల రైతులకు మండల కేంద్రంలోనే సబ్సిడీ ఎరువులు, జీలుగులు, పచ్చిరొట్ట విత్తనాలు వగైరా లభించేవన్నారు. కేవలం కోపరేటివ్ సొసైటీ వద్దకు వచ్చి అందరూ ఏక కాలంలో అవి పొందడానికి అనేక ఇబ్బంధులు ఎదుర్కొన్నారని అన్నారు. తాను కోపరేటివ్ చైర్మన్ గా నియామకం ఐన తర్వాత మొదటి సారిగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన సందర్భంగా మండలంలోని రైతులు నాణ్యమైన ఎరువులు, వరి విత్తనాలు పొందడానికి ఎటువంటి ఇబ్బంధులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశ్యంతోనే నాగుపల్లి, పట్వారిగూడెం, మల్కారం పంచాయితీలలో అధనంగా కోపరేటివ్ సొసైటీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నాగుపల్లి కేంద్రం వద్ద నాచారం, తొట్టిపంపు, గణేష్‌పాడు,తదితర పరిసర ప్రాంతాల రైతులకు అందుబాటులో ఉంటుందన్నారు. పట్వారిగూడెం కేంద్రం వలన గిరిజన పంచాయితీలన్నింటికి అందుబాటులో రైతులు సకాలంలో విత్తనాలు పొందుతారు. మల్కారం పంచాయితీ వలన చిన్నగొల్లగూడెం, పెద్దగొల్లగూడెం, గుత్తావారిగూడెం, నల్లకుంట,రాచూరుపల్లి, లచ్చాపురం, తదితర ప్రాంతాల రైతులకు అందుబాటులో ఉంటాయన్నారు. దమ్మపేట ప్రధాన కేంద్రం వలన మందలపల్లి, దమ్మపేట, ముష్టిబండ, అల్లిపల్లి, రంగువారిగూడెం, వడ్లగూడెం తదితర ప్రాంతాల రైతులకు సకాలంలో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కేంద్రాల వలన రైతులకు నాణ్యతో పాటుగా దళారీ వ్యవస్థను తగ్గించుకోవచ్చున్నారు. అసలు ధరలకు, లేదా బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడకుండా పొందవచ్చునని చైర్మన్ తెలిపారు. త్వరలో ప్రారంభించ బోయే ఈ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## రిటైర్డ్ ఉపాధ్యాయునికి పరామర్శ



దమ్మపేట రూరల్ ,జూన్ 2 ప్రభాతవార్త :

చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అస్వస్థకు గురైన సంగతిని తెలుసుకొని మిత్రులు కొందరు పరామర్శించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తన మిత్రుడి విషయం తెలుసుకొని ఆదివారం పరామర్శించారు. గతంలో దమ్మపేట లో వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేసి రిటైర్డ్ ఐన రాచమళ్ళ కృష్ణమూర్తి గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో భాదపడుతున్నాడని తెలిసి మిత్రులు చిన్నశెట్టి సత్యనారాయణ, యుగంధర్, అత్యం వెంకటేశ్వరరావు, చక్కిరాల మల్లేశ్వరరావు తదితరులు గంగారంలోని తన నివాసంలో పరామర్శించారు. కుటంభ సభ్యులతో ఆరోగ్య పరిస్థితి గురించి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అత్యవసర సమయం వచ్చినప్పుడు తమకు అండగా ఉన్నామనే విషయాన్ని మరొక్క సారి గుర్తు చేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## దమ్మపేట కోర్టులో మొదటిసారి జాతీయజెండా రెపరెపలు



దమ్మపేట రూరల్ ,జూన్ 2 ప్రభాతవార్త :

దమ్మపేట లో ప్రారంభమైన జూనియర్ సివిల్ జడ్జి కమ్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టునందు తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలు ఆదివారం వైభవంగా జరిపారు. మొదటిసారి కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండా రెపరెప లాడింది. దమ్మపేట కోర్టు సివిల్ జడ్జిబత్తుల రామారావు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ముందుగా గాంధీ, అంబేద్కర్ వంటి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ జాతీయ జెండాను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. దమ్మపేట బార్ ఆసోసియేషన్ ప్రెశిడెంట్ మారం సతీష్ కుమార్, వైస్ ప్రెశిడెంట్ ముప్పిడి శ్యాంసుధాకర్, ప్రధాన కార్యదర్శి గొంది మురళీ మోహన్, సీనియర్ న్యాయవాదులు ఉడతనేని శ్రీనివాసరావు,లక్కినేని నరేంద్ర బాబు,శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ కళాశాలలో ఆవిర్భావ వేడుకలు



అశ్వారావుపేట రూరల్, జూన్ 1 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల వ్యవసాయ కళాశాలలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాధించడంతో మన బాధ్యత తీరిపోలేదని రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడపాల్సిన బాధ్యత చాలా ఉందని అందుకోసం ప్రతీ ఒక్కరూ తమ తమ విధులు శక్తి వంచన లేకుండా నిర్వహించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా పేరున్న తెలంగాణను దేశంలో మొదటి స్థానంలో నిలబెట్టే ప్రయత్నంలో వ్యవసాయ విద్యార్థుల పాత్ర అత్యంత కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, జాతీయ సేవా పథకం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు



దమ్మపేట, జూన్ 2 ప్రభాతవార్త:

భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గట్టిపళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక బిజెపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గత నాలుగు సంవత్సరాలుగా అసెంబ్లీ కన్వీనర్‌గా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని పదవీ విరమణ పొందుతున్న గట్టిపళ్ళ శ్రీనివాసరావును, సీనియర్ నాయకులు పసుమర్తి పుల్లారావులను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో దారా నాగేశ్వరరావు, పసుపులేటి నాగరాజు, కణసాని బాలాజీ, గూడా ముత్యాలరావు, పుచి ప్రసాద్, దాసొ పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## టన్ను పామాయిల్ ధర రూ.13,438లు

అశ్వారావుపేట రూరల్, జూన్ 2, ప్రభాతవార్త:

మే నెలకు గాను టన్ను పామాయిల్ ధర రూ.13,438లు ప్రకటిస్తూ ఆయిల్‌ఫెడ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల ధరను పోల్చుకుంటే మే నెలకు గాను రూ.791లు తగ్గింది. ఏప్రిల్ నెలలకు గాను 14,229లు ఉండగా ప్రస్తుతం మరలా టన్ను పామాయిల్ ధర తగ్గడంతో రైతులు దిగులు చెందుతున్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ఘనంగా తెలంగాణ అవిర్భావ వేడుకలు



దమ్మపేట,ఏజెన్సీ,జూన్,2,ప్రభాతవార్త

;మండల కాంగ్రెస్ నాయకుల అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అవిర్భావ వేడుకలు మల్కారం రోడ్డులోని చినశెట్టి యుగంధర్ ఇంటి వద్ద ఘనంగా నిర్వహిచారు.ముందుగా దమ్మపేట మండల కాంగ్రెస్ అద్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్ జెండా అవిష్కరిచారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత మొదటి సారి కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వచ్చిందని,తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియ గాంధీ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్,కె.వి, సత్యనారాయణ, అత్తులూరి వెంకటరామారవు,రావు గంగాధరావు,ఎల్లిన మురళి,చినశెట్టి యుగందర్,చిట్టిబాబు,ఆర్.అజయ్ కుమార్,రాధయ్య, కోటగిరి సత్యం,కక్కిరాల రమేష్.చినశెట్టి సత్యనారాయణ,గట్ల సర్వేశ్వరావు,పగడాల రాంబాబు,కృష్ణ,గట్ల వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాల ఫలితం తెలంగాణ ఏర్పాటు



దమ్మపేట,ఏజెన్సీ,జూన్,2,ప్రభాతవార్త ;

సుదీర్ఘ పోరాటాలు,ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని దమ్మపేట సహకార పరపతి సంఘం చైర్మన్ ఎల్లిన రాఘవరావు అన్నారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సహకార పరపతి సంఘం అవరణలో అమరవీరులకు నివాళులు అర్పించి, తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూజలు జరిపి జాతీయ పతాకాన్ని అవిష్కరించారు.అక్కడికి విచ్చేసిన ఆధికారులకు,నాయకులకు సొసైటి చైర్మన్ రాఘవరావు తెలంగాణ అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్,కె.వి, సత్యనారాయణ,అత్తులూరి వెంకటరామారవు,రావు గంగాధరావు,ఎల్లిన మురళి,చినశెట్టి యుగందర్,రాధయ్య,కోటగిరి సత్యం,కక్కిరాల రమేష్.చినశెట్టి సత్యనారాయణ,సొసైటి డైరక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

## మోటర్స్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

దమ్మపేట, జూన్ 2 ప్రభాతవార్త:



దమ్మపేట మండల తెలంగాణ మోటర్స్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం ఎస్‌కె మస్తాన అధ్యక్షనత జరిగిన ఈ సమావేశానికి దమ్మపేట, మందలపల్లి గ్రామాలకు చెందిన మోటర్ వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. వర్కర్స్ పడే ఇబ్బంది గురించి చర్చించుకోవడం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా నూతన అధ్యక్షులుగా సిహెచ్ ఎసుదాస్, ఉపాధ్యక్షుడిగా ఆర్ లోకేష్, ప్రధాన కార్యదర్శిగా ఆర్ నవీన్, కార్యదర్శిగా వై మణకంఠ, కోశాధికారిగా ఎన్ పాండురంగాచారి, ఎన్ వినోద్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు ఏసుదాస్ మాట్లాడుతూ వర్కర్స్‌కు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని, చేతి పని చేసుకునే అందరికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలని, బ్యాంకు ద్వారా వడ్డీలేని రుణాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం





కారేపల్లి, జూన్ 2, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సింగరేణి మండల కేంద్రంలోని కారేపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ రాజారామ్, సర్కిల్ కార్యాలయంలో సిఐ బి తిరుపతిరెడ్డి, ఎంఈఓ, ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల్లో ఎంఈఓ జయరాజు, ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, తహసిల్దార్ సోనబోయిన సంపత్ కుమార్, సొసైటీ లో చైర్మన్ దుగినేని శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కాంగ్రెస్ కార్యాలయంలో అధ్యక్షుడు తలారిచంద్ర ప్రకాష్, స్థానిక బస్టాండ్ సెంటర్లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మీటకోట సింహాచలం జాతీయ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలతో పాటు ఇతర కూడలలో గ్రామాలలో యువత సైతం జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నో త్యాగాల, పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ప్రజలందరూ రాష్ట్ర ఉద్యమ సాధనలో భాగస్వాములై తమవంతుగా ఉందన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ ఉద్యమమే నాదమైన నీళ్లలో నిధులు నియామకాలను పూర్తిస్థాయిలో సాధించుకునే విధంగా పాలక ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు పనిచేసే రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. నాటి ఉద్యమంలో అమరులైన వారిని సమరించుకొని నివాళులర్పించారు. అంతకుముందు ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు.

# రైతులకు అందుబాటులో డిజిటల్ సేవలు



కారేపల్లి, జూన్ 2, ప్రభాతవార్త : కారేపల్లి సొసైటీ కార్యాలయంలో రైతులకు కావల్సిన డిజిటల్ సేవలు అందుబాటులోకి తేన్నుట్లుసొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం సొసైటీ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగరవేసిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ సొసైటీ ద్వారా వివిధ రకాల డిజిటల్ సేవలు అందించటానికి త్వరలో సీఎస్‌సీ కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఫాన్ కార్డు పొందటం, రైతులకు కావల్సిన ఎరువులు ,వివిధ బ్యాంకులకు సంబంధించి లావాదేవీలు చేయటం వంటి అనేక సేవలు అందించటం జరుగుతుందన్నారు. రైతులకు నిత్యం విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా పాలకవర్గం చర్యలు తీసుకుందన్నారు. జనుము, వరి విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కారేపల్లి సొసైటీ ద్వారా రైతులకు 19.30 కోట్లరుణాలు అందించటం జరిగిందన్నారు. రైతు సోదరులు తప్పని సరిగా తమ రుణాలను రెన్యూవల్ చేసుకోవటం ద్వారా ప్రభుత్వ ఇచ్చిన రుణమాఫీ పైకం తీసుకోవటానికి అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, తోటకూరి రాంబాబు, మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు, డేగల ఉపేందర్, కార్యదర్శి బొల్లు హన్మంతరావు, రైతులు దుగ్గినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ప్రోత్సాహం శ్రమకు విలువనిస్తుంది



కారేపల్లి, జూన్ 2, ప్రభాతవార్త : విధులలో కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి అందించే ప్రోత్సాహం వారి శ్రమకు విలువను ఇస్తుందని సింగరేణి సిఐ తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఉత్తమ విధులు నిర్వహించిన కానిస్టేబుల్ భూక్యా హరికి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కారేపల్లి ఎస్సై రాజారాం తన కింద స్థాయి సిబ్బంది విధులను ఉన్నతంగా నిర్వర్తించేందుకు ప్రోత్సాహంలో భాగంగా ప్రతినెల ఉత్తమ విధులు నిర్వహించిన కానిస్టేబుల్ కు వ్యక్తిగతంగా బహుమతులు అందజేస్తున్నారని అందులో భాగంగా గత నెలలో మంచిగా విధులు నిర్వహించిన కానిస్టేబుల్ హరికి బహుమతి అందించడం జరిగిందన్నారు. ఇలాంటి నిర్ణయాలతో ఉద్యోగుల పట్ల సహోద్భవ వాతావరణం పెరిగి విధుల పట్ల మరింత అంకితభావం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ సిబ్బంది కి చిరు గుర్తింపు ఇవ్వడం సంతోషకరమైన విషయంగా భావిస్తున్నానన్నారు. స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం చేసేందుకు తమ తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## మాదారం పంచాయతీ లో జెండా ఆవిష్కరణ



కారేపల్లి, జూన్ 2, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీ ఓ పర్వీన్ కైసర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం స్వీట్లను పంచిపెట్టారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత తెలంగాణ ఉద్యమం గూర్చి వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ అంగన్వాడీ టీచర్లు తుమ్మలపల్లి అనంతమ్మ జమీల పంచాయతీ సిబ్బంది ఎస్ నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు కిరార్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు

కొణిజర్ల, జూన్02,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవాలను పురస్కరించుకొని కొణిజర్ల మండలంలో ఆదివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో రోజారాణి అధ్యక్షతన ఎంపిపి గోసు మధు జాతీయ జెండా ఎగరవేశారు తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక తహశీల్దార్ తాప్సిల్ హుస్సేన్ జాతీయ జెడా ఎగరవేసి జాతీయ గీతం ఆలపించి వందన సమర్పణ చేశారు. మిఠాయిలు పంచి పెట్టి ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎందరో మహనీయుల ప్రాణత్యాఆల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని, రాష్ట్ర సాధనలో పాలి భాగస్తులైన అమరులు పోరాట యోధులు సేవలు, మరువలేనిదని కొనియాడి నేటి తెలంగాణ రాష్ట్రం ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి ప్రగతి సాధించినప్పుడే అమరులు కలలు కన్న తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి ప్రగతి సాధించినప్పుడే అమరులు కలలు కన్నా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధించినట్లని, అందుకు తెలంగాణ ప్రజలమైన మనం కూడా గర్వపడుతూ మన వంతు కూడా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తప్సిల్ హుస్సేన్, పలువురు అధికారులు, సిబ్బంది నాయకులు, మీడియా ప్రముఖులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలవాలని సమ్మక్క తల్లికి మొక్కులు



కారేపలి, జూన్ 2, ప్రభాతవార్త : నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయం సాధించాలని కోరుతూ కారేపల్లి మండలం గిద్దె వారిగూడెంకు చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు తెల్లగర్ల రామారావు ఆదివారం మేడారం సమ్మక్క సారక్క తల్లులను దర్శించుకుని, మొక్కులు మొక్కారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ అనే మూడు అక్షరాలు లేకపోతే నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, ఆయన పాలనలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కెసిఆర్ తిరిగి సీఎం కావాలని, వైరాకు మళ్లీ బానోత్ మదన్ లాల్ కు అవకాశం రావాలని ఈ సందర్భంగా శ్రీ సమ్మక్క సారక్క తల్లులను వేడుకున్నట్లు రామారావు తెలిపారు.

## బాధిత కుటుంబానికి షేక్ గౌసుద్దీన్ చేయూత



కారేపల్లి, జూన్ 2,, ప్రభాతవార్త : ఓ బాధిత కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా మైనారిటీ నాయకులు షేక్ గౌసుద్దీన్ చేయూతనందించారు. కారేపల్లి క్యాబిన్ బజార్ కు చెందిన సుతారి మేస్త్రి సయ్యద్ మై బల్లి సాహెబ్ ఇటీవల పక్షవాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని, షేక్ గౌసుద్దీన్ ఆదివారం వారి ఇంటికి వెళ్లి, నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, బియ్యంతో పాటు మూడు వేల రూపియల ఆర్థిక సాయం అందించారు. ఆపదలో ఉన్న వారికి తాను తోడుంటానని ఆ కుటుంబానికి ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులు మాట్లాడుతూ ఆపద ఉన్న చోట షేక్ గౌసుద్దీన్ ప్రత్యక్షమవుతాడని, వారి సమస్యలు తీర్యడానికి ఎల్లవేళలా ముందుంటాడంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు డాక్టర్ సాధిక్ ఆలీ, ఎండి ఖైలియుల్లా ఖాన్, సోమందుల నాగరాజు, సద్దాం హుస్సేన్, అబ్దుల్ వాహెబ్ పాష, ఫిరోజ్, పాష, ముస్తాక్ సోను మోసిన్, కొడివేలు కృష్ణ ు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ కార్యకర్త మృతి



కారేపల్లి, జూన్ 2, ప్రభాతవార్త : బాజుమల్లాయిగూడెం సిపిఎం సీనియర్ కార్యకర్త ఈసం ఎల్లయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణిం చారు. ఎల్లయ్య మృతదేహాన్ని సిపిఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర సందర్శించి, ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఎల్లయ్య మృతి పార్టీకి తీరని లోటు అని, ఆయన సాధన కోసం ప్రతి కార్యకర్త పాటుపడాలని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వల్లెబోయిన కొండలరావు, ఎనమనగండ్ల రవి, గిరిజన సంఘం మండల అధ్యక్షులు మూడు శోభన్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య, ఎర్రిపోతు భద్రయ్య, మద్దెల నాగయ్య, రాజబంటీ పుల్లయ్య, ఎర్రిపోతు నాగయ్య, షేక్ చ్ని సైదులు, మెరుగు రాములు, షేర్ వెంకటేశ్వర్లు, మాలోత్ రామకోటి, ఎర్రి పోతు నాగేష్, కోరం రంగయ్య, ఈసం అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - ఆకర్షణగా నిలిచిన ఎంపిడిఓ చంద్రమౌళి

*తల్లాడ, జూన్ 02, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ వి. రవికుమార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి



దొడ్డా శ్రీను, గ్రామ పంచాయతీ వద్ద స్పెషలాఫీసర్ ఎం. చంద్రమౌళి, స్టేషన్ వద్ద ఎస్సై బి. కొండలరావు, ప్రభుత్వాసుపత్రి వద్ద డాక్టర్ రత్న మనోహర్, ఎఈఓ కార్యాలయం వద్ద గురుమూర్తి, సొసైటీ కార్యాలయం వద్ద వీరమోహన్‌రెడ్డి, మల్లారం గ్రామపంచాయితీలో ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, అన్నారుగూడెంలో స్పెషలాఫీసర్ ఎండి. తాజుద్దీన్ జెండాలను ఆవిష్కరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు



ఉత్సాహంగా వచ్చిన వారిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల పట్ల వారి ముఖాల్లో అంత ఉత్సాహం కనబడలేదు. ఈ కార్యక్రమంలో డిటి ఏ. వనజ, గిర్దావర్లు యం. భాస్కర్, శ్రీనివాసాచారి, ఎఎస్ఓ తిరుపతిరావు,



పిఆర్ ఎఈ అశోక్, ఏపిఓ కోటయ్య, ఎఇఓ నాగుల్‌మీరా, దగ్గుల శ్రీనివా సరెడ్డి, ముర్వా మురళీధ రరావు, షేక్ ఈసుబ్, పూనాటి రామారావు, దూపాటి భద్రరాజు, గోరింట్ల మహేష్, టి. బాబు, మణికంఠ పాల్గొన్నారు.

**ఆకర్షణగా నిలిచిన ఎంపిడిఓ చంద్రమౌళి...**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జెండా ఆవిష్కరణకు హాజరైన ఎంపిడిఓ చంద్రమౌళి ఆకర్షణగా నిలిచారు. సూటు, బూటు వేసుకుని మిగిలిన అధికారుల కంటే ప్రత్యేకంగా హాజరు కావడంతో అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు ఎంపిడిఓ వైపే దృష్టి సారించారు. ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆయన ఒక్కరికే లాభం ఉందా సందేహానికి దారి తీశారనడంలో సందేహం లేదు. త్వరలో ఆయనకు డిప్యూటి సీఈఓగా పదోన్నతి రానుందనే చర్చ జరుగుతున్న నేపథ్యంలో సూటు, బూటుకు ప్రాధాన్యత సంతరించుకుంది.



**అన్నారుగూడెంలో ఏఓకు సన్మానం...**

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో పంచాయితీ స్పెషలాఫీసర్ ఎండి. తాజుద్దీన్‌కు పంచాయతీ కార్మికులను గ్రామస్థులు శాలువాతో సత్కరించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జెండా ఆవిష్కరించిన అనంతరం ఏఓను నాయకులు సన్మానించడంతో పాటు పంచాయితీలో శానిటేషన్ పనులు చేసే కార్మికులను సన్మానించి అభిమానం చాటుకున్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*కల్లూరు, జూన్ 02, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం కల్లూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు పసుమర్తి చందర్‌రావు జెండా ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, భూక్య శివకుమార్ నాయక్, లింగబోయిన పుల్లారావు, షేక్ తురాబ్ అలీ, పెద్దబోయిన శ్రీనివాసరావు, ఎస్‌కె. ఉస్మాన్, ఎనుముల రాము, బానోత్ హతీరామ్, విజయరావు, తోట సుబ్బారావు, ఉపేందర్, కిషోర్ దత్, కార్యకర్తలు, అభిమానులు, తెలంగాణ వాదులు పాల్గొన్నారు.

పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో....



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై షాకీర్, ఎస్సీ వసతి గృహంలో స్టాలిన్, గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి కృష్ణారావు, పంచాయితీ రాజ్ కార్యాలయంలో రాంబాబు, ప్రభుత్వాసుపత్రిలో లవన్‌కుమార్, విద్యుత్ శాఖ కార్యాలయంలో గణేష్, రైతు వేదికలో ఏఓ రూప, స్త్రీ శక్తి భవనంలో నిర్మల, ఎంపిపి కార్యాలయంలో రఘు, పశువైద్యశాలలో మమత, తహశీల్దార్ కార్యాలయంలో పులి సాంబశివుడు, మార్కెట్ కమిటి కార్యాలయంలో కార్యదర్శి పంతులు, సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో ఆనంద్, ఎస్ఈ కార్యాలయంలో ఆనంద్‌బాబు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏసిడిపిఓ రత్తమ్మ, గురుకుల కళాశాలలో శ్రీలత, గిరిజన ఆశ్రమ పాఠశాలలో విజయనిర్మల, జల వనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయంలో లక్ష్మీనారాయణ, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయంలో , చెన్నూరు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు తబస్సుమ్ తదితరులు జెండాలను ఆవిష్కరించారు.

# సత్తుపల్లిలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

*సత్తుపల్లి, జూన్ 02, ప్రభాతవార్త:*

రాష్ట్ర అవతరణ దినత్సోవం సందర్భంగా సత్తుపల్లి లోని పలు ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలను సుందరంగా తీర్చిదిద్ది రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈసందదర్భంగా ఆదివారం ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు జాతీయ జెండాలను ఎగరవేసి అమరవీరులకు నివాళ్ల అర్పించారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కూసంపూడి మహేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు దాసరి వెంకటరామిరెడ్డి





( చి ట ి ట నాయన), తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యోగీశ్వర రావు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రభాకర్‌రావు, ఏసిపి కార్యాలయంలో ఏసిపి అనిశెట్టి రఘు, పోలీస్ స్టేషన్‌లో సిఐ టి. కిరణ్, ఇరిగేషన్ కార్యాలయంలో ఇఇ శ్రీనివాసరెడ్డి, విద్యుత్ శాఖ కార్యాలయంలో డిఇ రాములు, ఏడిఈ ప్రసాద్ బాబు, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో రాములు, మండల పరిధిలోని బి.గంగారం బెటాలియన్‌లో కమాండెంట్ వెంకట రాములు, ఫారెస్టు రేంజ్ కార్యాలయంలో రేంజర్ హేమలత, ఎఫ్‌డిసి కార్యాలయంలో డిఎం గణేష్, ప్రభుత్వ వైద్యశాలలో సూపిరింటెండెంట్ వెంకటేశ్వం ్రావు, ఆర్టీసీ డిపోలో డిఎం యు. రాజ్యలక్ష్మి, ప్రైవేటు పాఠశాలలో, కార్యాలయాల్లో ఆయా సంస్థల యజమానులు జాతీయ జెండాను ఎగరవేసి అమరవీరుల చిత్ర పటాలకు ఘనంగా నివాళులు అర్పించారు.

## రోగులకు పండ్లు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ

*సత్తుపల్లి, జూన్ 02, ప్రభాతవార్త:*

రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘుమయి దయానంద్ , రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టాదయానంద్ విజయ్ కుమార్‌లు ఆదివారం మతా, శిశు విభాగంలో బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. వారివెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరరావు, వైద్యులు డా. కిరణ్, డా. శివ కృష్ణలతో పాటు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌తోట సుజలారాణి, కాంగ్రెస్ నాయకులు



పింగలి శామ్యూల్, కమల్ పాషా, గాదె చెన్నారావు, రజియా తదితరులు ఉన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మకు నివాళులు



*తల్లాడ, జూన్ 02, ప్రభాతవార్త*

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి తెలంగాణ ఉద్యమ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు రావుల గోపిగౌడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌపిగౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఐలమ్మతో పాటు ఉద్యమారులు గద్దర్, సర్దార్ పాపన్నగౌడ్ తదితర మహానుభావులు అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ముచ్చింతల చెన్నయ్య, ముచ్చింతల యల్లారావు, నాయకులు షేక్ జాని, షేక్ అషు, నిమ్మతోట శ్రీను, ద్వైత సాగర్, జి. గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసి ప్రయాణీకులకు ఉచిత మజ్జిగ పంపిణి



*కల్లూరు, జూన్ 02, ప్రభాతవార్త*

లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్, ఆర్యవైశ్య సంఘం కల్లూరు పట్టణ అధ్యక్షులు చలువాది నగేష్‌కుమార్ వారి కుమారుడు చలువాది వెంకట స్మరణ్‌తో కలిసి కల్లూరు బస్టాండ్‌లో ఆర్టిసి ప్రయాణీకులకు, సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. 62వ రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం చలువాది నగేష్ కుమార్ ప్రయాణీకులందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. టీం సత్తుపల్లి తరఫున, ప్రయాణీకుల తరఫున చలువాది నగేష్‌కుమార్ కుటుంబ సభ్యులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినందుకు ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మిత్రులు, గంగుల నారాయణరావు, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కృష్ణమూర్తిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*సత్తుపల్లి, జూన్ 02, ప్రభాతవార్త:*



సత్తుపల్లి మండలం, గంగారం గ్రామంలో మాజీ మంత్రి జలగం ప్రసాద్ అనుచరుడు, మాజీ సర్పంచ్, రిటైర్డు ఉపాధ్యాయుడు రాచమల్ల కృష్ణమూర్తిని ఆదివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. అనారోగ్యంతో గత కొద్ది రోజుల నుండి బాధపడుతున్న కృష్ణమూర్తిని ఆయన స్వగృహానికి వెళ్లి దమ్మపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు అత్యం వెంకటేశ్వరరావు, చిన్నశెట్టి సత్యనారాయణ, చిన్నశెట్టి యుగేంధర్‌రావు, మల్లేశ్వరరావులు పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

# మొక్కుబడి'గా ఇజిఎస్ సామాజిక గ్రామసభల 'తనిఖీలు'

**-'గుట్టు, చప్పుడు' కాకుండా ముగిస్తున్న 'తనిఖీల భాగోతం'-ఉన్నతాధికారులను ప్రక్కతోవ పట్టిస్తున్న 'ఇజిఎస్' అధికారులు**

**-పత్రికా ప్రతినిధులకు సమాచారం ఇచ్చే ఆనవాయితీ 'బంద్'-ఇజిఎస్ సామాజిక తనిఖీల వ్యవహారం పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు**

*నేలకొండపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం పరిధిలోని స్త్రీశక్తి భవన్ నందు జరిగిన ఇజిఎస్ 15వ విడత సామాజిక తనిఖీ గ్రామ సభలు కేవలం మొక్కుబడిగా సాగాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి అధికారికంగా ఇజిఎస్ సామాజిక తనిఖీ గ్రామ సభలకు తప్పకుండా స్థానిక పత్రికా ప్రతినిధులకు, మీడియా వారికి సమాచారం ఇచ్చే ఆనవాయితీ గతంలో ఉండేది. కాగా, శనివారం నేలకొండపల్లి లోని స్త్రీశక్తి భవన్ నందు జరిగిన ఇజిఎస్ సామాజిక తనిఖీ గ్రామసభలు అందుకు భిన్నంగా సాగాయి. ఇజిఎస్ సామాజిక తనిఖీ గ్రామసభల నిర్వహణ స్థానిక పత్రికావిలేకరులకు ఎటువంటి సమాచారం ఇవ్వరంట...ఇది ఇజిఎస్ అధికారుల అంతర్గత వ్యవహారమని, ఈ విషయం ఎవ్వరికి చెప్పవద్దని సదరు ఇజిఎస్ అధికారులు చెవులు కొరుక్కోవడం కన్పించింది. అంటే, ఇజిఎస్ సామాజిక తనిఖీ గ్రామసభలకు పత్రికా విలేకరులకు సమాచారం 'బంద్' అన్నమాట. ఎవ్వరికీ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కేవలం గుట్టు,చప్పుడు కాకుండా గ్రామ సభల తనిఖీలు నిర్వహించడం ఇజిఎస్ అధికారులకే చెల్లుబాటు కావడం గమనార్హం. ఈ గ్రామ సభల నిర్వహణ విషయంలో కూడా ఎంపిడివోను సైతం ఇజిఎస్ అధికారులు ప్రక్కతోవ పట్టించినట్లు వివిధ గ్రామాలలోని ఉపాధి కూలీలు ఆరోపణలు చేస్తోన్నారు. గతంలో కొంత కాలం మండల పరిషత్ ఆవరణలోను, ఆతర్వాత, స్త్రీశక్తి భవన్ ఆవరణలోను పెద్దఎత్తున టెంట్లు వేసి అందరికీ తెలిసే విధంగా ఇజిఎస్ సామాజిక గ్రామసభల (ఓపెన్ ఫోరం) నిర్వహణ అట్టహాసంగా జరిగేది. అయితే, ప్రస్తుతం ఇక్కడ





జరిగిన సామాజిక తనిఖీ గ్రామసభలకు హాజరైన డిఆర్‌డివో అడిషనల్ పిడి శిరీష కూడా తనకేమి పట్టనట్లుగా సమావేశంలో పాల్గొని కేవలం మొక్కబడిగా ప్రసంగించినట్లు ఆరోపణలు విన్పిస్తోన్నాయి. ఈ సమావేశంలో పాల్గొన్న అడిషనల్ పిడి శిరీష మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులను కూలీల సద్వినియోగం చేసుకోవాలని, కూలీల వేతనం చెల్లింపుల్లో నిర్లక్ష్యం చేయవద్దని చెప్పారు. కానీ, ఉపాధి కూలీల వేతనం చెల్లింపుల విషయంలో ఇజిఎస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వేతనాలకు పెద్దగా 'కోతలు' పెడుతున్నారని ఇటీవల నేలకొండపల్లి లోని కట్టలమ్మ చెరువులో మట్టి పనులు చేస్తున్న ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున గ్రామంలోని ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై దాదాపు రెండు గంటల పాటు ధర్నా, రాస్తారోకో జరిపి ప్రధాన రహదారిని స్తంభింప చేసి ఆంధోళన జరిపిన సంఘటన అడిషనల్ పిడి దృష్టికి రాకపోవడం గమనార్హం. అయినా, ఈ విషయం డిఆర్‌డివో అడిషనల్ పిడి దుష్టికి చేరకపోవడం మండల 'ఇజిఎస్' అధికారుల ఉపాధి పనుల 'చేతివాటం' నిర్వహణ తీరుకు 'అద్దం' పడుతోంది. కూలీలు ఒకరి పేరుతో మరొకరు పనులు చేయడం, పనులు చేసిన వారికి కూలీ వేతనం ఇవ్వకుండా, వేరొకరికి పనులు చేయకుండానే వేతనాలు చెల్లించినట్లు గత కొద్ది రోజుల క్రితం ఓఉపాధి కూలీ తాను చేసిన పనుల వేతనాన్ని తనకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వేరొకరి ఇంటి ముందు ధర్నా చేపట్టగా విషయం తెల్సిన మండల ఇజిఎస్ అధికారులు హుటాహుటిన సదరు గ్రామంకు వెళ్ళి గుట్టు,చప్పుడు కాకుండా సమస్యను పరిష్కరించిన సంఘటనలు కూడా బహిరంగానే విన్పిస్తోన్నాయి. ఉపాధి కూలీలకు వంద రోజులు పని దినాలు ఏయే గ్రామాలలో, ఎక్కడ కల్పించారో అధికారులు స్పష్టం చేయాల్సి ఉందని కొందరు ఉపాధి కూలీలు గట్టిగా ప్రశ్నిస్తోన్నారు. కొన్ని గ్రామాలలో ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌లు లేక కేవలం మేట్ల సహాయంతో ఏదో విధంగా పనులు సాగినట్లు సైతం బహిరంగానే ఆరోపణలు విన్పిస్తోన్నాయి. ఉపాధి పనుల కోసం ఎందరు కూలీలు ధరఖాస్తులు చేసుకున్నారు, ఎందరికి పనులు కల్పించారో ఇజిఎస్ అధికారులు స్పష్టం చేయాలని కొందరు ఉపాధి కూలీలు డిమాండ్ చేస్తున్నారు. నేలకొండపల్లి మండలంలో జరిగిని ఇజిఎస్ సామాజిక తనిఖీ గ్రామసభల అవకతవకల వ్యవహారమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు వివిధ గ్రామాలకు చెందిన ఉపాధి కూలీలు, ప్రజా సంఘాల నాయకులు సిద్ధమైనారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, దశాబ్ది ఉత్సవ వేడుకలు



*నేలకొండపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి నందు వివిధ ప్రభుత్వ, ప్రయివేట్



కార్యాలయాలు, సంస్థల లోను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ స ందర్భంగా జాతీయ త్రివర్ణ పతాకాల ఆవిష్కరణలు వేడుకగా జరిగాయి. నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిపి వజ్జా రమ్య,



మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కే.గౌరీశంకర్, నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణ నందు



స్థానిక ఎంపిడివో, గ్రామ పంచాయతీ స్పెషలాఫీసర్ యం.ఎర్రయ్య జాతీయ పతాకాన్ని ఎగుర వేసారు. ఇక్కడి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తోట నాగరాజు, ప్రొహిభిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో సిఐ జగన్నాథరావు జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. అలాగే, స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం, సబ్‌ట్రెజరరీ, ప్రభుత్వ హాస్పిటల్, ఎన్ఎస్‌పి సబ్‌డివిజన్ కార్యాలయంల వద్ద సంబంధిత అధికారులు జాతీయ



పతాకాలను ఎగురవేసారు. అంతేకాక, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి, చెన్నారం, బోదులబండ, మూటాపురం పిఏసిఎస్‌ల వద్ద



ఆయా సొసైటీల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, వందనపు నాగేశ్వరరావు, అనంతు కాశయ్య, బాగం హేమంతరావు జాతీయ జండాలను ఎగుర వేసారు. అలాగే, వివిధ బ్యాంక్‌లు, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ త్రివ ర్ణ పతాకాలను ఎగుర వేసారు. అనంతరం అందరికి మిఠాయిలను పంపిణీ చేసారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తుల ర్యాలీ



*నేలకొండపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం, దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి నేలకొండపల్లి నందు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ క్రొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలకు జోహర్లు అర్పిస్తూ వారు స్థానిక బిఆర్ఎస్ కార్యాలయం నుంచి బయలదేరి గ్రామంలో ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, స్థానిక ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, తెలంగాణ ఉద్యమకారులు మరికంటి రేణుబాబు, సాయిని సత్యనారాయణ, గడ్డం గురవయ్య, యల్లయ్య, తోటకూర మురళీ, మండల బిఆర్ఎస్ నాయకులు దేవరశెట్టి వెంకటేశ్వర్లు, ఖమ్మం కాంతారావు, దేవరశెట్టి లక్ష్మణరావు, శీలం శ్రీనివాసరావు, కూరపాటి అప్పారావు, కైలాసపు శ్రీను, రేపాకుల సూరయ్య, చావా వంశీ, పగిడికత్తుల శ్రీకాంత్, సోడెపొంగు ప్రశాంత్, సిద్దు, నాగేంద్రబాబు, రాము, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు ఘనంగా సన్మానం

*నేలకొండపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి నందు పదవ తరగతి పరీక్షలలో మండల స్థాయిలో మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులైన మెరిట్ విద్యార్థులు గోరెంట్ల రాకేష్, సాయి హరీష్, కందగట్ల కావ్యలకు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి షీల్డ్‌లను అందచేసి ఘనంగా సన్మానించారు. అలాగే, తెలంగాణ ఉద్యమకారులు వాసం లక్ష్మయ్య, తెల్లగొర్ల చినలింగస్వామిలను వారు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల చినలింగస్వామి, కోశాధికారి దండా రవీంద్రబాబు, సొసైటీ మాజీ అధ్యక్షులు గెల్లా జగన్‌మోహన్‌రావు, నెల్లూరి వీరబాబు, యలమద్ది లెనిన్, వెల్లంపల్లి శ్రీనివాసరావు, వల్లంచెట్ల భాస్కరరావు, ఈసి మెంబర్‌లు కోడూరి వెంకటాచారీ, దేవరశెట్టి లక్ష్మణరావు, జివిరమణగుప్తా, రేలా నర్సింహరెడ్డి, బోనగిరి యుగంధర్, భాస్కరరెడ్డి, సైదయ్య పాల్గొన్నారు.

## కామేపల్లిలో ఈదురు గాలులతో వర్షం

*కామేపల్లి, జూన్ 2, ప్రభాతవార్త :*

కామేపల్లి లో ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. రోహిణి కార్తెలో ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై వర్షం కురిసింది వర్షం రాకతో ఎండలతో విలవిలలాడిన ప్రజలకు వాతావరణం చల్లబడటంతో వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగింది. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. రుతుపవనాలు ప్రవేశిస్తుండటంతో రైతులు ఖరీఫ్ లో పత్తి విత్తనాలను విత్తడం కొరకు ఆసక్తిని కనబరుస్తున్నారు.

# ఘనంగా స్వరాష్ట్ర దశాబ్ది వేడుకలు

**- తెలంగాణ అమరులకు కలెక్టర్ నివాళి**
**- స్వరాష్ట్ర సాధనను స్ఫూర్తిగా తీసుకోవాలి : కలెక్టర్ ప్రియాంక ఆల**
**- ప్రగతి, సమగ్రాభివృద్ధి దిశగా పయనించాలి**

ఖకొత్తగూడెం కలెక్టరేట్, జూన్2 – ప్రభాతవార్త:





తెలంగాణ సిద్ధించి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వరాష్ట్ర దశాబ్ది వేడుకలను ఆదివారం వైభవోపేతంగా నిర్వహించారు. తెలంగాణ దశాబ్ది ముగింపు వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ప్రగతి మైదానంలో తెలంగాణ అమరవీరుల స్తూపానికి నివాళ్లు అర్పించి, పుష్పాంజలిని సమర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించినన కార్యక్రమంలో పోలీసులు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. జాతీయపతాకాన్ని ఆవిష్కరించి, వందనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతరం జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. రాష్ట్ర ఆవిర్భావ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని కలెక్టర్ సందేశాన్నిస్తూ.. స్వరాష్ట్రం సిద్ధించి 10 నుంచి 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. తొలిదశ ప్రత్యేక తెలంగాణ డిమాండ్ సాకారమవక పోవడంతో తీవ్ర నిరాశా నిస్పృహలు చోటుచేసుకున్నప్పటికి ఇక కనుమరుగయిందనకున్న స్వరాష్ట్ర సాధన నినాదం 90వదశకంలో ఉవ్వెత్తున ఎగిసిందన్నారు. మలిదశ ఉద్యమంలో అనుసరించి వివేకం, వ్యూహాత్మక విధానాలు అన్ని వర్గాల ప్రజలను విభేదాలకు అతీతంగా నడిపించిందన్నారు. 2011లో ఉద్యోగులు, కార్మికుల 42రోజుల సమ్మె, శ్రీకృష్ణ కమిటి ప్రతిపాదనలతో 2013 జూలై 30న అప్పటి కేంద్రప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటుకు తీర్మానం చేయడం, అక్టోబర్ 3న మంత్రిమండలి ఆమోదం, 2014లో ఫిబ్రవరి 18న రాష్ట్ర ఏర్పాటు కు బిల్లు, 20న రాజ్యసభలో ఆమోదం, 2014 మార్చి1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదంతో జూన్2న దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని గుర్తుచేశారు. రాష్ట్ర సాధనలో 1200మంది అమరులైయ్యారన్నారు. స్వరాష్ట్ర సాధనలో అమరులైన వారికి హృదయపూర్వక నివాళ్లు అర్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ఏర్పాటు పోరాటంలో అనంతర పదేళ్ల ప్రగతి ప్రయాణంలో ప్రజలు ప్రదర్శించిన అపూర్వమైన స్ఫూర్తిని, అమరుల ఆశయాల సాధనను కొనసాగిస్తు ప్రగతిలో దేశానికి దిక్సూచిగా రాష్ట్రం నిలిచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. శాసనసభ, పార్లమెంట్, శాసనమండలి ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతం వాతావరణలో నిర్వహించామన్నారు. త్వరలో ఎన్నికల కోడ్ ముగియనున్న నేపథ్యంలో నిరుపేదలు, నిరక్షరాస్యులు, మారుమూల ప్రాంతాలు అధికంగా ఉన్న జిల్లాలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సమగ్రాభివృద్ధి దిశగా పయనించేలా సమిష్టిగా కృషి చేయాలన్నారు.



# జిల్లా జైలును సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ఖమ్మం లీగల్, జూన్ 2, ప్రభాతవార్త:

జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల సూచనల ప్రకారం ఆదివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ దానవాయిగూడెంలోని జిల్లా జైలును సందర్శించారు. జైలులోని ఖైదీల బ్యారక్‌లను, శౌచాలయాలను, నర్సింగ్ ప్రదేశాన్ని, వంటగదిని తనిఖీ చేశారు. వంటగదిని పరిశీలించి, ఖైదీల కోసం తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. కారాగారంలోని కర్మాగారంలో తయారవుతున్న ఇనుప మంచాలను పరిశీలించారు. తదనంతరం విచారణ ముద్దాయిలు, శిక్షా ఖైదీలతో మాట్లాడారు. వారి కేసుల వివరాలు తెలుసుకోవడంతో పాటు జైలులో వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అందరు విచారణ ముద్దాయిలకు న్యాయవాదులు ఉన్నారా అని ఆరా తీశారు. న్యాయవాదులను నియమించుకోలేని వారు ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సీనియర్, సివిల్ జడ్జి కెవి.చంద్రశేఖర్‌రావు, జైలు అధికారులను ఏ.శ్రీధర్, లక్ష్మినారాయణ, న్యాయ సహాయ న్యాయవాదులు మామిడి హనుమంతరావు, మల్లెబోయిన వలరాజు, తొర్రికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రేపే ఎన్నికల కౌంటింగ్

**మూడంచల భద్రత నడుమ ఓట్ల లెక్కింపు**
**ఉదయం 8గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం**
**పోస్టల్ బ్యాలెట్ ఈవిఎంల లెక్కింపు ఒకేసారి ప్రారంభం**
**1500 మంది సిబ్బందితో కౌంటింగ్ ప్రక్రియ**
**144 సెక్షన్ అమలు**
**సభలు, సమావేశాలు ర్యాలీలకు అనుమతి లేదు**
**సమావేశంలో జిల్లా రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్**
**రేపే ఎన్నికల కౌంటింగ్**
**మూడంచల భద్రత నడుమ ఓట్ల లెక్కింపు**
**ఉదయం 8గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం**
**పోస్టల్ బ్యాలెట్ ఈవిఎంల లెక్కింపు ఒకేసారి ప్రారంభం**
**1500 మంది సిబ్బందితో కౌంటింగ్ ప్రక్రియ**
**144 సెక్షన్ అమలు**
**సభలు, సమావేశాలు, ర్యాలీలకు అనుమతి లేదు**
**సమావేశంలో జిల్లా రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్**

ఖమ్మం, జూన్ 2, ప్రభాతవార్త:

ఖమ్మం లోక్‌సభ సాధారణ ఎన్నికల ఓట్ల కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమన తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌లో పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌తో కలిసి రిటర్నింగ్ అధికారి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఖమ్మంలో లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించి, అన్ని అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్నట్లు తెలిపారు. ఖమ్మం లోక్‌సభ పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నట్లు, 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు 7 కౌంటింగ్ హాళ్లు పోస్టల్ బ్యాలెట్ల కొరకు ఒక హాల్, మొత్తం 8 కౌంటింగ్ హాళ్లు సిద్ధం చేశామన్నారు. ప్రతి హాల్లో 14టేబుళ్లు ఏర్పాటు చేయగా, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్లో 18టేబుళ్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి టేబుల్‌కి ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని ఆయన తెలిపారు.



ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో మొత్తం 16లక్షల 31వేల 39 మంది ఓటర్లు ఉండగా 12లక్షల 41వేల 135 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 10వేల687 పోస్టల్ బ్యాలెట్లు ఉండగా, ఆదివారం వరకు 430 ఇటిపిబిఎస్ ద్వారా ఓట్లు పోలయినట్లు ఆయన అన్నారు. కనిష్టంగా అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో 184 పోలింగ్ కేంద్రాలుండగా కౌంటింగ్ ప్రక్రియ 13 రౌండ్లలో గరిష్టంగా సత్తుపల్లి, పాలేరు, అసెంబ్లీ సెగ్మెంట్లకు 290,294 పోలింగ్ కేంద్రాలు వున్నందున 21 రౌండ్లలో కౌంటింగ్ పూర్తయినట్లు ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు వివిప్యాట్‌ల కౌంటింగ్ ర్యాండింగ్ చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4గంటల మధ్య కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా కార్యాచరణ చేసినట్లు ఆయన అన్నారు. ఉదయం 8గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. 600 మంది కౌంటింగ్ సిబ్బంది 600 మంది సీలింగ్, సహాయక సిబ్బంది, 250 మంది పోలీసులు, మొత్తంగా 1500 మంది కౌంటింగ్ ప్రక్రియలో విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. అభ్యర్థులు 565 మంది కౌంటింగ్ ఏజెంట్లను ప్రతిపాదించినట్లు వీరందరికి పాసులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, లిక్విడ్ పదార్థాలు కౌంటింగ్ హాల్లోకి అనుమతి లేదన్నారు. ఫలితాల వెల్లడి సమాచారం వేగంగా చేరుటకు ఏర్పాట్లు చేశామన్నారు.

కౌంటింగ్ కేంద్రం వద్ద ఎల్ఇడిలు ఏర్పాటు చేసి ఫలితాలు ప్రదర్శించినట్లు అదే విధంగా నగరంలోని కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, రైల్వేస్టేషన్, వైరాబస్‌స్టేషన్, సత్తుపల్లి బస్‌స్టేషన్ వద్ద ఎల్ఇడి తెరలు ఏర్పాటు చేసి ఫలితాలు ఎప్పటికప్పుడు అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ఎన్నికల సంఘం ఎన్కోర్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఫలితాలు ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో చూడవచ్చని ఆయన అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద అంబులెన్స్, ప్రత్యేక వైద్యశిభిరం, ఫైర్ సేవలు అందుబాటులోఉంచామన్నారు. కౌంటింగ్ రోజున సిబ్బంది ఉదయం 5గంటలకు ఏజెంట్లు ఉదయం 6గంటల వరకే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, స్ట్రాంగ్ రూమ్‌లను ఉదయం 5గంటలకు పరిశీలకులు, అభ్యర్దులు, ప్రతినిధుల సమక్షంలో తెరవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామన్నారు. ఏసిపి ప్రత్యేక బలగాలు కేటాయించామన్నారు. కౌంటింగ్ ప్రక్రియ తర్వాత వైరా, రూరల్, నగరంలో సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించి గొడవలు జరిగే ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో భద్రతా దళాలను మోహరిస్తామన్నారు. మీడియా ప్రవేశానికి ప్రత్యేక గేట్ ఏర్పాటు చేశామన్నారు. మీడియా వారికి ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన ఆథారిటి లెటర్స్ ఉన్న వారికి ప్రవేశం ఉంటుందన్నారు. ప్రవేశం వద్ద ప్రిస్కింగ్ చేపడతామని, తనిఖీల అనంతరం అనుమతి ఉంటుందని పోన్లు క్లోక్ రూంలో ఉంచాలన్నారు, పోస్ట్ కౌంటింగ్ గొడవలు జరిగితే సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రశాంతగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా సహకరించాలని పోలీస్ కమీషనర్ తెలిపారు.